జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 20, డిసెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




9 లో

## ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం

- ట్రస్ట్ ద్వారా విద్యా, వైద్య రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- కుప్పం ఎన్టీఆర్ సర్కిల్‌లో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న నారా భువనేశ్వరి

# మంత్రుల మౌనరాగం!

- సైలెంట్ మోడ్‌లో సీనియర్లు
- వైసీపీ విమర్శలపై ఎదురుదాడి కరవు
- పెన్షన్ల తొలగింపుపై వైసీపీ ఉధృత ప్రచారం
- 3 లక్షల పెన్షన్లు తొలగిస్తున్నారంటూ వైసీపీ క్షేత్రస్థాయి ప్రచారం
- అయినా తిప్పికొట్టలేని నిస్సహాయ స్థితిలో కూటమి
- పదువులు తీసుకున్నా.. మంత్రుల మౌనం
- పదవులొచ్చిన వారితోనే మాట్లాడించమంటున్న సీనియర్లు
- ఉత్సవ విగ్రహాలుగా మారిన సచివులు
- నియోజకవర్గ నేతల్లోనూ అదే నిర్వేదం
- కూటమిలో మాట్లాడుతున్నది కొందరే
- పెదవి విప్పని సీనియర్ నేతలు
- బుద్దా వెంకన్న, డొక్కా, విల్సన్ మరికొందరి ఎదురుదాడి
- సీనియర్లలో స్పందిస్తున్నది సోమిరెడ్డి ఒక్కరే
- స్తబ్దతలో సోషల్‌మీడియా సైన్యం
- ఫలితంగా వైసీపీ ఆరోపణలు నిజమని నమ్ముతున్న వైనం




(మార్తి సుబ్రహ్మణ్యం)

అధికారంలోకి రాకముందు వైసీపీపై చెలరేగిపోయిన టీడీపీ సీనియర్లు.. పార్టీ అధికారంలోకి వచ్చాక మాత్రం నిస్తేజంగా కనిపిస్తున్నారు. అటు టీడీపీ సోషల్‌మీడియా సైనికులదీ అంతే నిర్వేదం. పోనీ.. మంత్రి పదవులు తీసుకున్న మంత్రులేమైనా వైసీపీపై ఎదురుదాడి చేస్తున్నారా అంటే.. వారూ దుప్పటిముసుగేసుకుని పడుకోవడం,తమ్ముళ్లకు నచ్చడం లేదు. పోనీ పాతకాపులేమైనా పెదవి విప్పుతున్నారా అంటే.. 'పదవులిచ్చిన వారితో మాట్లాడించండి. మాతో ఎందుక'ంటూ నిష్ఠూరపు స్వరాలు వినిపిస్తున్న వైచిత్రి. ఆ ప్రకారంగా.. పదవులు పొందిన వారు-పొందని వారూ కలసి ఏకగళంతో మౌనరాగం ఆలపించడమే ఆశ్చర్యం. ఫలితంగా ఆరునెలల కూటమి పాలనపై వైసీపీ చేస్తున్న ఆరోపణలు-విమర్శలే జనంలోకి వెళుతూ, అవి నిజమేనని నమ్ముతున్న పరిస్థితి. ఆరునెలల కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత, సర్కారు సాధించిన విజయాలు తప్ప.. సర్కారుపై వైసీపీ చేసే విమర్శలు, ఆరోపణలే జనంలోకి వెళుతుండటాన్ని తమ్ముళ్లు జీర్ణించుకోలేకపోతున్నారు. మంత్రి పదవులు తీసుకున్న వారితో పాటు, కార్పొరేషన్ చైర్మన్ పదవులు పొందిన వారితోపాటు.. మంత్రి పదవులు దక్కని సీనియర్లు సైతం, వైసీపీ నేతల ఆరోపణలపై ఎదురుదాడి చేయకుండా, మౌనరాగం ఆలపిస్తుండటంపై పార్టీ శ్రేణులను విస్మయపరుస్తోంది.

ప్రధానంగా రేషన్ బియ్యం కుంభకోణంతోపాటు.. తాజాగా రాష్ట్రంలో 3 లక్షల పెన్షన్లు కట్ చేశారంటూ వైసీపీ అధినేత జగన్ నుంచి, మాజీ మంత్రుల వరకూ శరపరంపరగా చేస్తున్న ఆరోపణలను.. ఆ స్థాయిలో తిప్పికొట్టే మంత్రులు గానీ, పదవులు తీసుకున్న కార్పొరేషన్ చైర్మన్లు గానీ, భూతద్దం వేసి వెతికినా కనిపించకపోవడంపై క్యాడర్‌లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.


సహజంగా కొత్తగా మంత్రులయిన వారు చురుకుగా ఉంటారు. తమను తాము నిరూపించుకునేందుకు, ఉబలాట పడుతుంటారు. తమ నాయకుడిని మెప్పించి, ఆయన దృష్టిలో పడేందుకు విపక్షాలపై ఎదురుదాడికి అస్త్రశస్త్రాలు పదును పెడుతుంటారు. కానీ విచిత్రంలో కూటమి ప్రభుత్వంలో.. కొత్తగా మంత్రి పదవి అవకాశం లభించిన సత్యకుమార్‌యాదవ్ తప్ప, మిగిలిన మంత్రులంతా మౌనరాగం ఆలపించడాన్ని క్యాడర్ ఆక్షేపిస్తోంది.

పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్, డోలా స్వామి, రాంప్రసాద్‌రెడ్డి, సుభాష్, దుర్గేష్, నాదెండ్ల మనోహర్, సవిత, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్, బిసి జనార్దన్‌రెడ్డి, టిడి భరత్, అనగాని సత్యప్రసాద్, రామానాయుడు రాజకీయ విమ ర్శలపై ఎదురుదాడి చేయకపోవడాన్ని పార్టీ క్యాడర్ ప్రత్యేకంగా ప్రస్తావిస్తోంది. ఇక హెూంమంత్రి అనిత అప్పుడప్పుడు స్పందిస్తున్నారన్న వ్యాఖ్యలు లేకపోలేదు. అయితే వీరిలో రామానాయుడు, సవిత, నాదెండ్ల మనోహర్ తమ శాఖలపై పట్టు సాధించి తరచూ మాట్లాడుతుండటం ఒక ఊరట.

ఇక రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన ఆనం రామానారాయణరెడ్డి, గతంలో కూడా మంత్రిగా పనిచేసిన నారాయణ, ఫరూఖ్, అచ్చెన్నాయుడు, పార్థసారథి కూడా వైసీపీ ఆరోపణల దాడిపై ఎదురుదాడి చేయకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి సీఎం-ఆయన కుటుంబసభ్యులు, పాలనలో అవినీతిపై దాదాపు ప్రతిరోజూ ఆరోపణలు సంధిస్తున్నారు. అయితే విచిత్రంగా క్యాబినెట్‌లో సీనియర్ అయిన ఆనం గానీ, గతంలో మంత్రిగా చేసిన నారాయణ గానీ వాటిపై ఇప్పటి వరకూ ఎదురుదాడి చేసిన దాఖలాలు లేవు.

సీనియర్ మంత్రి ఆనం ఇప్పటివరకూ జగన్‌పై నేరుగా ఎదురుదాడి చేసిన దాఖలాలు లేవంటున్నారు. అయితే కాకాణి ఆరోపణలతో పాటు, జగన్ ఆయన

మిగతా.. 2లో



11

యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా 3 సంస్థలతో సీడాప్ ఒప్పందాలు



05

మీరు టిడిపిలో ఉన్నప్పుడు ధనయజ్ఞం.. ఈ రోజు జలయజ్ఞం అయిందా ?

## ఆరు నెలల్లో 3.14 లక్షల పెన్షన్లు కట్

- అది విజన్ కాదు. 420
- మేనిఫెస్టోను ఎగ్గొట్టే ప్రణాళికది
- చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని నిద్ర లేపడమే.
- ఎక్కడ చూసినా లిక్కర్, శాండ్ మాఫియానే.
- ఎమ్మెల్యేలు దోచుకుంటున్నారు.
- సీఎం సహా, నీకింత.. నాకింత అని పంచుకుంటున్నారు.
- కరెంటు బిల్లులు షాక్ కొడుతున్నాయి.
- ప్రతిపక్షంలో కష్టాలు, కేసులు సహజం
- మనకూ మంచి టైం వస్తుంది.
- నన్నే 16 నెలలు జైల్లో పెట్టారు
- ప్రజల అండతో ముఖ్యమంత్రిగా వచ్చాను
- ఎవరూ భయపడొద్దు.
- మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్



11 లో

## నిలిచిన ప్రాజెక్టులకు పరుగులు

- 21 అంశాలపై ఏపీ క్యాబినెట్‌లో చర్చ
- వెల్లడించిన సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**అమరావతి,మహానాడు:** గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాల యంలో జరిగిన ఇ-క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థ సారథి మీడియాకు వివరించారు.

**1.పంచాయితీ రాజ్ డ గ్రామీణాభివృద్ధి శాఖ**

- గత ప్రభుత్వం చాతగాని తనం, అనుభ రాహిత్యం మూలంగా రాష్ట్రం ఏవిధంగా నష్టపోయిందో ఈ జలజీవన్ మిషన్ పనులు ఒక ఉదాహరణ
- కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ.26,824 కోట్ల విలువైన 77,917 పనులను రాష్ట్రా నికి మంజూరు చేసింది.
- ఈ పథకం క్రింద కొన్ని రాష్ట్రాలు రూ. లక్ష నుండి రూ. 1.50 కోట్ల ను తీసుకున్నాయి
- మన కంటే చిన్న రాష్ట్ర మైన కేరళా రాష్ట్రం రూ.70వేల కోట్ల వరకు తీసుకోవడం జరిగింది.

మిగతా.. 2లో

## ఆల్బర్టో లొంగోతో రేవంత్ భేటీ.. ఇదిగో సాక్ష్యం!

2 లో

- డిసెంబర్ 13న లొంగోతో ముఖ్యమంత్రి సమావేశం
- 73 లక్షల రూపాయల రేసు ఫీజులను కూడా తిరిగి పంపించింది
- ఈ డబ్బులు తీసుకోమని చాలాసార్లు కోరినా ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వం ఆ డబ్బులను తీసుకోలేదు
- ప్రభుత్వంతో పలుసార్లు లేఖల రూపంలో ఫార్ములా ఈ సంస్థసంభాషణలు కొనసాగించింది
- హెచ్‌ఎండిఏఇండియన్ ఓవర్సీస్ ప్రభుత్వ బ్యాంకు నుంచి ఈ నిధులను ఆ సంస్థకు చెల్లించింది
- తనపై రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నమోదు చేసిన ఫార్ములా ఈ కేసు పైన స్పందించిన కేటీఆర్
- ఇలాంటి అక్రమ కేసులకు అణిచివేతలకు కుట్రలకు భయపడకుండా కొట్లాడుతూనే ఉంటాం
- ఏసీబీ సంస్థ కేసు నమోదు చేసే పరిధి లేనేలేదు
- ఫార్ములా ఈ సహ వ్యవస్థాపకుడుతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయిన ఫొటో, డాక్యు మెంట్లను బయటపెట్టిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




## ఫార్ములా ఈ - కార్ రేసు కుంభకోణంలో ఏ1గా కేటీఆర్

- ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్.. ఏ3గా హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి
- కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు
- 13 (1) ఏ, 13 (2) పీసీ యాక్ట్, 409, 102 బీ సెక్షన్ల కింద కేసు నమోదు
- ఎలాంటి అనుమతులు లేకుండానే విదేశీ కంపెనీకి రూ. 55 కోట్లు చెల్లించారనే ఆరోపణ
- రెండు, మూడు రోజులలో కేటీఆర్ కు నోటీసులు జారీ
- విచారణలో కేటీఆర్ అరెస్టు తప్పదా?



**హైదరాబాద్:** అనుకున్నదే జరిగింది. ఫార్ములా ఈ - కార్ రేసు కుంభకోణంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఉచ్చు బిగిస్తున్నా రని, అందులో భాగంగా ఆయనపై ఏసీబీ కేసు నమోదు చేయడం ఖాయమంటూ వస్తున్న కథనాలు నిజమయింది.

మిగతా.. 2లో

## వ్యూహం సినిమాకు ఫైట్‌నెట్ నుంచి 2.15 కోట్లు చెల్లించిన జగన్

- వ్యూస్ ప్రకారం డబ్బులు చెల్లించేలా సంస్థతో ఒప్పందం
- సినిమాకి 1863 వ్యూస్ ఒక్కో వ్యూస్‌కి 11 వేలు
- 2019కి 10 లక్షల కేబుల్ కనెక్షన్లు ఉంటే 2024కి 5 లక్షల కనెక్షన్లకు తగ్గాయి
- గత పాలకులు 5 ఏళ్లలో ఫైబర్ నెట్ సేవలను నిర్వీర్యం చేశారు
- దివాలా అంచున ఫైబర్ నెట్ సంస్థ - సంస్థ అప్పులు రూ. 1262 కోట్లు
- ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ జీవీ రెడ్డి




**విజయవాడ,మహానాడు:** జగన్ హయాంలో దర్శకుడు రాంగోపాల్‌వర్మ తీసిన వ్యూహం సినిమాకు 2.15 కోట్లు సంస్థ తర పున చెల్లించినట్లు ఏపీ ఫైబర్

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 20, డిసెంబర్ 2024

## ఫార్ములా ఈ-కార్ రేసు కుంభకోణంలో ఏ1గా కేటీఆర్

(మొదటిపేజీ తరువాయి..)

పదేళ్లు తెలంగాణను శాసించిన బీఆర్ఎస్‌లో పెను కుదుపు. ఏ-1 ముద్దాయిగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఉత్తరాధిపతి కేటీఆర్‌పై తెలంగాణ ప్రభుత్వం కేసు నమోదు చేయడం సంచలనం సృష్టించింది.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ లో కేటీఆర్‌పై కేసు నమోదయింది. ఈ కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిని చేర్చారు. విదేశీ కంపెనీకి ఎలాంటి అనుమతులు లేకుండానే రూ. 55కోట్లు చెల్లించారనే ఆరోపణలతో కేసు నమోదయింది.

కేటీఆర్‌పై కేసు నమోదు చేయడానికి అనుమతించాలని గత నెల గవర్నర్‌కు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. దీంతో కేటీఆర్‌పై కేసు నమోదు చేయడానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నాలుగు రోజుల క్రితం అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కేసు నమోదు చేయాలంటూ, మూడు రోజుల క్రితం ఏసీబీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లేఖ రాశారు. గవర్నర్ అనుమతిని కూడా లేఖకు జత చేశారు.

ఈ క్రమంలో కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసింది. నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. 13 (1) ఏ, 13 (2) పీసీ యాక్ట్, 409, 102 బీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేబినెట్ అనుమతి, ఫైనాన్స్ క్లియరెన్స్ లేకుండా నిధులు చెల్లించారని ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు. కేటీఆర్ పై కేసు నమోదు కావడంతో, ఆయనను అరెస్ట్ చేస్తారని బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. రెండు, మూడు రోజులలో కేటీఆర్ కు నోటీసులు జారీ చేసి, విచారణకు పిలిచే అవకాశం ఉంది. కాగా విచారణ దశలోనే కేటీఆర్‌ను అరెస్టు చేసే అవకాశం లేకపోలేదని బీఆర్ఎస్ వర్గాలు భావిస్తున్నాయి. తాజా పరిణామాలు బీఆర్ఎస్‌లో కలకలం రేపుతున్నాయి.

## నిలిచిన ప్రాజెక్టులకు పరుగులు

(మొదటిపేజీ తరువాయి..)

నెట్ సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి తెలిపారు. వ్యూస్ ప్రకారం డబ్బులు చెల్లించేలా సంస్థతో ఒప్పందం జరిగిం దన్నారు. ఆ సినిమాకి 1863 వ్యూస్ మాత్రమే రాగా, అంటే ఒక్కో వ్యూస్‌కి 11 వేలు చెల్లించినట్లు అయ్యిందన్నారు. ఇలా అనేక అవకత వకలు జరిగాయని నిర్ధారణ అయ్యిందన్నారు.

ఇంటర్నెట్ కేబుల్ సర్వీసులను ప్రజలకు తక్కువ రేట్లకే అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2014లో ఎపి ఫైబర్ నెట్‌ను ప్రారంభించారని, ఇది సర్వీస్ ప్రొవైడర్ కేబుల్ నెట్ వర్క్ అని జీవీ రెడ్డి తెలిపారు.


ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో ఉన్న ఫైబర్ నెట్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ ఫైబర్ నెట్ వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇంటర్నెట్ నెట్ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. వాటి ఫలాలను ప్రజలు, ఉద్యోగులు చూశారన్నారు.. 2019 నాటికి పది లక్షల కనెక్షన్లు ఉండగా 2024 నాటికి కేవలం ఐదు లక్షల కనెక్షన్లు కు పడిపోయాయన్నారు. పది రెట్లు పెరగాల్సిన కనెక్షన్లు సగానికి తగ్గి దివాళా అంచుకి సంస్థ ను తెచ్చారన్నారు. ఇంత మంది ఉన్నా ఎందుకు కనెక్షన్లు తగ్గాయో అర్థం కావడం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాలంలో 108 మంది ఉద్యోగుల కి నెలకు రూ. 40 లక్షలు చెల్లించగా, గత ప్రభుత్వం లో 1,360 మంది ఉద్యోగులకు నెలకు రూ.4 కోట్లు చెల్లించార న్నారు. గతంలో జీతాలపై చేస్తున్న ఖర్చు 10 రెట్లు పెరిగాయన్నారు. ఈ ఐదేళ్లల్లో ఫైబర్ నెట్ సేవలను నిర్వీర్యం చేశారన్నారు. పురోగమనం లేకపోగా తిరోగమనం దిశగా గత పాలకలు ఫైబర్ నెట్ సంస్థ ను మార్చారన్నారు. సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు.

ప్రభుత్వ కార్పొరేట్ ఆఫీసులో ఒక పద్ధతి అనేది లేకుండా గతంలో సంస్థను నడిపారన్నారు. ఐదేళ్లల్లో జరిగిన అవినీతి పై విజిలెన్స్ విచారణ జరుగుతుందన్నారు.. నివేదిక వచ్చిన పిదప పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. గతంలో కేబుల్ ఆపరేటర్లను ఇబ్బందులకు గురి చేసినట్లు. అంతేకాకుండా వారి నుంచి డబ్బులు కూడా వసూలు చేసి కనెక్షన్లు ఇవ్వలేదన్నారు. రూ. 1,262 కోట్ల రూపాయల అప్పు నేడు ఫైబర్ నెట్ సంస్థపై ఉందని, ఆదాయం వచ్చే సంస్థ ను కూడా అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. ఫైబర్ నెట్ సంస్థను 2016 లో రూ. 3,580 కోట్ల తో అన్ని విధాలా ఏర్పాటు చేసి మొదలు పెట్టారన్నారు. అంతా సిద్ధం చేసిన సంస్థ కు గత పభుత్వ హయాంలో 6,800 కోట్ల రెట్టింపు ఖర్చు చేశారన్నారు. అన్ని విధాలా నెలకొల్పిన సంస్థ కు ఇన్ని వేల కోట్లు ఎలా ఖర్చు చేశారన్నారు. కేవలం మెయింటెనెన్స్ కు అన్ని వేల కోట్లు ఎక్కడ ఖర్చు పెట్టారో తెలియడం లేదన్నారు. అన్ని విషయాలపై విచారణ జరుగుతుందన్నారు.

నియామక పత్రాలు లేకుండా ఫైబర్ నెట్ సంస్థలో ఉద్యోగాలు ఇచ్చారని, వారు ఎక్కడ పనిచేస్తున్నారో తెలియకుండా ఉందని, ఒక్క వాట్సప్ మెసేజ్ తో ఉద్యోగం, వేల రూపాయలు జీతం ఇచ్చారన్నారు. ఇలా వేలాది మందికి ఉద్యోగాలు కల్పించారని, వీరంతా వేరే చోట పనిచేస్తూ, సంస్థలో మాత్రం జీతాలు తీసుకున్నారన్నారు. విచారణ మొత్తం పూర్తి అయ్యాక గత ప్రభుత్వం చేసిన అవకతవకల మొత్తాన్ని బయట పెడతామన్నారు. కేబుల్ ఆపరేటర్ లను స్థానికంగా ఉన్న విద్యుత్ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని, పోల్ కి వైర్లు ఉంటే తొలగించడం సరి కాదని, మీకు ఇబ్బంది ఉంటే మా దృష్టి కి తీసుకురమ్మని, ఇటువంటి చర్యలు చేయవద్దని విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నామన్నారు. అనేక ఆరోపణలు వచ్చిన ఓ మహిళా ఉద్యోగినిని ఉద్యోగం నుంచి తొలగించామన్నారు. గతంలో అక్రమంగా ఎంపిక చేసిన వారిని పూర్తిగా తొలగిస్తామని, పూర్తి పారదర్శకంగా నోటిఫికేషన్ ఇచ్చి ఖాళీలను భర్తీ చేస్తామన్నారు.. కేబుల్ ఆపరేటర్ లతో సమావేశాలు పెట్టి ఫైబర్ నెట్ ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. స్టేట్ ఫైబర్ నెట్ కనెక్షన్లను రెండేళ్లలో 50 లక్షలకు పెంచుతామన్నారు.

## ఆల్బర్టో లొంగోతో రేవంత్ భేటీ.. ఇదిగో సాక్ష్యం!

హైదరాబాద్: ఈరోజు నేను చెప్పిన ప్రతి మాటకి చూపించిన ప్రతి డాక్యుమెంట్‌కి కట్టుబడి ఉన్నాను. కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఈ మొత్తం వ్యవహారంలో భంగపాటు తప్పదు. తెలంగాణ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆధారాలు లేకుండా అడ్డగోలుగా చేస్తున్న దుష్ప్రచారాన్ని గమనించాలని మమ్మల్ని ఎన్నుకొని ప్రధాన ప్రతిపక్షం పాత్ర ఇచ్చిన రాష్ట్ర ప్రజలకు నిజాలు తెలియజేయాల్సి ఉన్న నేపథ్యంలోనే, ఈరోజు



The Gazette

Log In | Subscribe

NEWS

Formula E sues Montreal over cancelled races

By Matthew Lapierre

June 15, 2018 9:03 AM

A thin crowd in the stands the Formula E qualifying on René-Lévesque St., on Saturday July 29, 2017. Pierre Obendrauf Montreal Gazette

The organizers of last summer's disappointing Formula E race say that



రాష్ట్ర ప్రభుత్వం యొక్క తీరును రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని కుట్రలను ప్రజల ముందు ఉంచాను

ముఖ్యమంత్రి దివాలాకోరుతనం వల్లనే ఈ కేసు పెట్టాడు. రాష్ట్ర ప్రభుత్వం ఫార్ములా ఈ అంశంలో అవినీతి జరిగింది అని భావిస్తే అందుకు తగిన ఆధారాలు సాక్ష్యాలు ఉంటే ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలోనే చర్చ పెట్టమని సవాలు విసురుతున్న. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఎలాంటి ఆధారాలు లేదు. కేవలం రాజకీయపరమైన దురుద్దేశంతోనే ఈ ఫార్ములా ఈ కేసు నమోదు చేయడం జరిగింది.

నిజంగానే ఈ రాష్ట్ర ప్రభుత్వంలో తెలివైన మంత్రులు కానీ, ముఖ్యమంత్రి కానీ ఉంటే అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ప్రజల దృష్టికి ఇందులో జరిగిన అవినీతిని చెప్పాలి. కానీ అసెంబ్లీలో మాట్లాడలేని దద్దమ్మ మంత్రులుముఖ్యమంత్రి కేవలం లీకులతో దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో పైసా కూడా వృధా కాలేదు. ఈ నూతన కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్లనే రేసులు రద్దు అయ్యాయి.

### ఫార్ములా ఈ కేసు పైన లేవనెత్తిన కేటీఆర్ కీలకమైన ప్రశ్నలు

హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన ఎలక్ట్రానిక్ వెహికల్స్ రంగా ప్రపంచ పటంలో హైదరాబాద్ను నిలిపేందుకు ఫార్ములా ఈ రేస్‌ని నిర్వహించాలని ప్రయత్నం చేసాం. అందులో విజయవంతంగా మొదటి రేసును పూర్తి చేసాము. ఇందుకోసం తెలంగాణ ప్రభుత్వం తరఫున హెచ్ఎండిఏ సుమారు 30 కోట్లు.. ప్రైవేటు స్పాన్సర్ ace అర్బన్ మరో వంద పది కోట్లు ఖర్చు చేశాయి.

తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిన కేవలం 30 కోట్ల రూపాయల ఖర్చుతో, రేసు అనంతరం హైదరాబాద్ నగర ఆర్థిక వ్యవస్థకు 700 కోట్ల రూపాయల ప్రయోజనం కలిగిందని నీల్సన్ సంస్థ తెలిపింది. అయితే తొలి దఫా జరిగిన రేసు అనంతరం ప్రైవేట్ స్పాన్సర్ కి ఆర్థికపరమైన నష్టం రావడంతో, రెండవ రేసులో తాను పాల్గొన లేనట్లు తెలియజేశారు. దీంతో ఫార్ములా ఈ రేసు నిర్వాహక సంస్థ, తెలంగాణ ప్రభుత్వానికి కొనసాగించాలా లేదా ఆపివేయాలని అడిగింది

అయితే వందల కోట్ల రూపాయల ఎలక్ట్రిక్ వాహన రంగ పెట్టుబడుల నేపథ్యంలో రానున్న మూడు సంవత్సరాల పాటు ముందస్తుగా చేసుకున్న ఒప్పందం మేరకు రేసులను నిర్వహించాలని ప్రభుత్వం తరఫున నిర్ణయం తీసుకున్నాము. అందులో భాగంగానే హెచ్ఎండిఏ చట్టంలో స్పష్టంగా ప్రస్తావించిన మేరకు, హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం హైదరాబాద్ నగరానికి మరింత ప్రాచుర్యం తీసుకురావచ్చు అన్న నిబంధనల మేరకు రేసుని హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది

హెచ్ఎండిఏ వైస్ చైర్మన్ హోదాలో ప్రిన్సిపల్ సెక్రెటరీ తో కలిసి నిర్ణయం తీసుకొని, ఆ మేరకు నిబంధనల మేరకు ఫైల్ సర్కులేట్ చేసి ఫార్ములా ఈ నిర్వహణ సంస్థకు డబ్బులు చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నాము. అందులో భాగంగానే సుమారు 55 కోట్ల రూపాయలను రెండు విడతల్లో చెల్లించాము. అయితే తదుపరి చెల్లింపులు చేయాల్సిన అవసరం ఉన్నదని ఫార్ములా ఈ సంస్థ, డిసెంబర్ 7 నాడు ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరింది.

FIE సంస్థ ఫార్ములా ఈ సహ వ్యవస్థాపకుడు ఆల్బర్టో లొంగో తో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పటి పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్లు సమావేశం అయ్యారు. సమావేశం అత్యంత సానుకూలంగా జరిగిందని నూతన ప్రభుత్వం కూడా ఈ రేసులను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ కూడా రాసింది.

అయితే డిసెంబర్ 13న జరిగిన ముఖ్యమంత్రి సమావేశం అనంతరం డిసెంబర్ 19న మరొకసారి ఫార్ములా ఈ సంస్థ రానున్న రేసు నిర్వహణ కోసం ప్రభుత్వం చెల్లించాల్సిన కాంట్రాక్టు నిబంధనలను ఫీజుల గురించి ప్రస్తావించింది. డిసెంబర్ 21 నాటికి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని చెప్పాలని, లేకుంటే రేసును నిర్వహించే పరిస్థితి తమకు ఉండదని తెలిపింది. డిసెంబర్ 22వ తేదీన FIE సంస్థ లీగల్ డైరెక్టర్ దాన కిషోర్ కు తెలంగాణ ప్రభుత్వానికి లేఖ రాశారు. మరో నాలుగు రోజుల పాటు అంటే డిసెంబర్ 26వ తేదీ నాటికి గడువు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము తమతో చేసుకున్న ఒప్పందాన్ని గౌరవించకపోవడంతో, హైదరాబాద్ నగరంలో రేసులు నిర్వహించలేమని స్పష్టంగా తెలియజేసింది.

అయితే అంతర్జాతీయ ఫార్ములా ఈ నిర్వాహక సంస్థ fieకి భారత దేశ విభాగం చెల్లించిన 73 లక్షల రూపాయల రేసు ఫీజులను కూడా తిరిగి పంపించింది. భారతదేశ విభాగమైన ఎఫ్ఎంఎస్సిఐ సంస్థ తెలంగాణ ప్రభుత్వానికి ఈ డబ్బులు తీసుకోమని చాలాసార్లు కోరినా ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వం ఆ డబ్బులను తీసుకోలేదు. 55 కోట్ల రూపాయల నిధులను రెండు వాయిదాలలో తమకు ముట్టిన విషయాన్ని స్పష్టంగా పేర్కొంటూ, తదుపరి మూడవ వాయిదా గురించి, స్పష్టంగా తెలంగాణ ప్రభుత్వంతో పలుసార్లు లేఖల రూపంలో ఫార్ములా ఈ సంస్థ సంభాషణలు కొనసాగించింది. అత్యంత చట్టబద్ధంగా పారదర్శకంగా హెచ్ఎండిఏ ఇండియన్ ఓవర్సీస్ ప్రభుత్వ బ్యాంకు నుంచి ఈ నిధులను ఆ సంస్థకు చెల్లించింది. ఒక ప్రభుత్వ రంగ బ్యాంకు ఆర్బిఐ నిబంధనలను తుంగలో తొక్కి విదేశీ సంస్థకు నిధులు చెల్లించింది అని ఈ రాష్ట్ర ప్రభుత్వము మతిలేని మాటలను మాట్లాడుతుంది.

కేవలం కాంగ్రెస్ పార్టీకి ఈ క్రీడల వలన జరిగే ప్రయోజనాలను అర్థం చేసుకునే తెలివి లేకపోవడం వలనే కాంట్రాక్టును రద్దు చేసుకుంది. గతంలో ఫార్ములా ఈ ని మాంట్రియల్ అనే నగరంలో ఇదే విధంగా అక్కడ స్థానిక పట్టణ ప్రభుత్వం మారడం వలన నూతన ప్రభుత్వం రద్దు చేసుకోవడం జరిగింది. ఫార్ములా ఈ సంస్థ మాంట్రియాల్ నగరం పైన నష్టపరిహారం కేసు వేసి సుమారు మూడు మిలియన్ డాలర్లను నష్టపరిహారంగా పొందింది

అదేవిధంగా అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ రంగంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హరీష్ సాల్వే అనే ప్రముఖ న్యాయవాదితో ఫార్ములా ఈ తెలంగాణ ప్రభుత్వం పైన వేసిన కేసును రాష్ట్ర ప్రభుత్వం దాచి పెట్టింది. ప్రభుత్వ డబ్బులు నేరుగా క్రీడా సంస్థ బ్యాంకులోకి ప్రభుత్వ రంగ బ్యాంకు ద్వారా చేరినప్పుడు అవినీతి అనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. కానీ తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం, ఫార్ములా ఈ సంస్థతో జరిపిన సంభాషణలు రేసు నిర్వహణ కోసం అంగీకరించిన నిర్ణయం.. ఆ తర్వాత కాంట్రాక్టు నిబంధనలను ఉల్లంఘించి రేసు నుంచి తప్పుకోవడం డబ్బులు చెల్లించకపోవడం, దాని ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పైన ఫార్ములా ఈ నమోదు చేసిన కేసును ఫార్ములా ఈ సంస్థ కాంట్రాక్టు ప్రకారం డబ్బులు వెనక్కి తీసుకోమని కోరిన స్పందించకపోవడం వంటి అంశాలు అన్నింటిని దాచి పెట్టింది.

అసలు అవినీతి అనేది జరగనే లేనప్పుడు జరిగిన ప్రతి లావాదేవీ యొక్క వివరాలు చాలా స్పష్టంగా ఉన్నప్పుడు ఏసీబీ సంస్థ కేసు నమోదు చేసే పరిధి లేనేలేదు. అవినీతి జరగనే లేనప్పుడు అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయడం అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క దివాలా కోరుతనానికి నిదర్శనం.

## మంత్రుల మౌనరాగం!

(మొదటిపేజీ తరువాయి..)

పార్టీ నాయకులపై ఎప్పటికప్పుడు విరుచుకుపడుతోంది కేవలం సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాత్రమే కావడం గమనార్హం. ఆయనకు మంత్రి పదవి ఇవ్వకపోయినా, తొలి నుంచీ టీడీపీ ప్రత్యర్థులపై అదే స్థాయిలో ఎదురుదాడి కొనసాగిస్తుండటం విశేషం.

కృష్ణా జిల్లాలో మాజీ మంత్రి జోగి రమేష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, దేవినేని అవినాష్ చేస్తున్న ఆరోపణలపై మంత్రి కొల్లు రవీంద్ర బాగానే స్పందిస్తున్నా, మరో మంత్రి పార్థసారథి మాత్రం స్పందించక పోవడం కార్యకర్తల అసంతృప్తికి కారణమవుతోంది. మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, మాజీ మంత్రి దేవినేని ఉమా మాత్రం జగన్, ఆయన పార్టీపై నిరంతరం విరుచుకుపడుతున్నారు.

ఇక గుంటూరు జిల్లాలో మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి కూటమిపై విరుచుకుడుతున్నా, జిల్లా మంత్రి అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్ నుంచి చప్పుడు లేక పోవడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. అసలు ఈ జిల్లాలో పార్టీ కార్యకర్తలు.. తమకు కష్టం వస్తే ఎవరిని కలవాలో అర్థం కాని పరిస్థితి. దానితో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, నక్కా ఆనంద్‌బాబు, యరపతినేని శ్రీనివాసరావును కలసి సమస్యలు మొర పెట్టుకుంటున్న పరిస్థితి.

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మాజీ మంత్రి నాగార్జున, జిల్లా ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ కూటమిపై ఆరోపణల వర్షం కురిపిస్తున్నా.. జిల్లా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా స్వామి తమకేమీ పట్టనట్లు ఉండటంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. జనసేనలో చేరిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఇటీవలి కాలంలో జగన్‌పై నేరుగా విమర్శనాస్త్రాలు సంధించారు. కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో మంత్రి అనగాని సైతం అంటీముట్టనట్లు వ్యవహరిస్తుండటంపై విస్మయం వ్యక్తమవుతోంది. పోనీ ఈ ముగ్గురు తమ శాఖలపై పట్టు సాధించి, శాఖాపరంగా ఏమైనా ప్రతిభ కరబరుస్తున్నారా అంటే అదీ లేదంటున్నారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మాజీ మంత్రి కన్నబాబు.. ఇటీవలి కాలంలో రేషన్ బియ్యం కుంభకోణం, కాకినాడ సెజ్‌కు సంబంధించి శరపరంపరగా సంధించిన ఆరోపణాస్త్రాలకు.. జిల్లా మంత్రి వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్ నుంచి ఎదురుదాడి కరవు. వీరిలో కందుల దుర్గేష్ తన శాఖపై కొంత పట్టు సాధించినా, సుభాష్ విషయంలో అది కూడా కనిపించడం లేదంటున్నారు. జిల్లాలో పార్టీకి పెద్దదిక్కుగా ఉన్న సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు కూడా రేషన్ కుంభకోణంపై ఎదురుదాడి చేయకపోవడంపై కార్యకర్తలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్యచౌదరి తన నియోజకవర్గానికే పరిమితమయ్యారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో మంత్రి రామానాయుడు తన శాఖపై అద్భుతమైన పట్టు సాధించిన ప్పటికీ, వైసీపీపై ఎదురుదాడిలో నిర్లిప్తంగా ఉన్నారంటున్నారు.

ఇక ఉమ్మడి విశాఖలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, సమన్వయకర్త విజయసాయిరెడ్డి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్సీ కల్యాణి కూటమి వైఫల్యాలపై శరపరంపరగా ఆరోపణాస్త్రాలు సంధిస్తున్నప్పటికీ, విశాఖ జిల్లాలో వాటిపై స్పందించే నేతలకు దిక్కులేకుండా పోయింది. ఇక్కడ మాజీ మంత్రులు దాడి వీరభద్రరావు, గంటా శ్రీనివాసరావు, బండారు శ్రీనివాసరావు ఉన్నప్పటికీ వారంతా మౌనంగా ఉండటమే శ్రేణులను ఆశ్చర్యపరుస్తోంది. జిల్లా మంత్రి వంగలపూడి అనిత అప్పుడప్పుడు మాత్రమే స్పందిస్తున్నారంటున్నారు.

ఉమ్మడి విజయనగరంలో మాజీ మంత్రి బొత్స తరచూ కూటమి వైఫల్యాలను విమర్శిస్తున్నప్పటికీ.. జిల్లా మంత్రి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌లో చలనం లేదన్న అసంతృప్తి పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. అసలు మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పార్టీ వ్యవహారాల్లో అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారంటున్నారు. ఇక శ్రీకాకుళంలో జగన్ బాధితుడైన సీనియర్ మంత్రి అచ్చెన్నాయుడు.. వైసీపీ ఆరోపణలపై ఎదురుదాడి చేయకుండా మౌనంగా ఉండటంపై, పార్టీ వర్గాల్లో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ చేసే విమర్శలపై అచ్చెన్నాయుడు స్పందించకపోవడం బట్టి, ఆయన రాజకీయంగా పెద్ద చురుకుగా లేరని అర్థమవుతోందని పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ఉమ్మడి కర్నూలు జిల్లాలో వైసీపీ నేతల నుంచి పెద్దగా విమర్శలు లేకపోయినా.. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు, జగన్-వైసీపీ ఆరోపణలకు సంబంధించి రాజకీయపరమైన ఎదురుదాడికి దూరంగా ఉంటున్నారని, పార్టీ వర్గాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. సీనియర్ మంత్రి ఫరూఖ్, కొత్త మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, టిజి భరత్ రాజకీయపరమైన ఎదురుదాడిలో విఫలమయ్యారన్న విమర్శలు లేకపోలేదంటున్నారు. వీరికంటే సీనియర్ నేత కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, సుజాతమ్మనే వైసీపీపై ఎదురుదాడి చేస్తున్నారని చెబుతున్నారు. అసలు కర్నూలు ఎంపి ఏం చేస్తున్నారు? ఎక్కడున్నారన్నది పార్టీ కార్యకర్తలకే అర్థం కావడం లేదంటున్నారు.

చిత్తూరు జిల్లాలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన తనయుడైన ఎంపి మిధున్‌రెడ్డి, మాజీ మంత్రి రోజా, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి శరపరంపరగా సంధిస్తున్న ఆరోపణాస్త్రాలను ఎదుర్కొనే నేతలే లేకపోవడం ఆశ్చర్యం. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఈ విషయంలో విఫలమయ్యారన్న విమర్శలు లేకపోలేదు. ఇక తిరుమల లడ్డులో కల్తీ అంశం నుంచి.. జగన్‌పై ఎదురుదాడి అంశంలో బలిజనాడు కన్వీనర్, పార్టీ నేత ఓవి రమణ ముందున్నారు. ఇది సీఎం చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కావడం ప్రస్తావనార్హం.


కడపలో ఎంపి అవినాష్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి కూటమిపై చేసే విమర్శలను కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, బీటెక్ రవి మినహా ఎవరూ స్పందించడం లేదంటున్నారు. ఇటీవల ఇక్కడి నుంచి వైసీపీ కార్పొరేటర్లు టీడీపీలో చేరినప్పటికీ, జగన్‌పై ఎదురుదాడికి నాయకత్వం వహించే వారే కరవయ్యారం టున్నారు. కడప వైసీపీ అధినేత జగన్ సొంత జిల్లా కావడం ప్రస్తావనార్హం.

ఇక అనంతపురంలో వైసీపీ నేత అనంతవెంకట్రామిరెడ్డి కూటమిపై తరచూ చేస్తున్న విమర్శలను.. జిల్లాకు చెందిన మంత్రి పయ్యావుల కేశవ్, సవిత తిప్పికొట్టడంలో విఫలమవుతున్నారన్న విమర్శలు లేక పోలేదు. మంత్రి సవిత కనీసం తన శాఖాపరమైన విషయంలో చురుకుగా ఉన్నప్పటికీ, సీనియర్ నేత పయ్యావుల కేశవ్ ఎందుకో నిర్లిప్తంగా ఉండటంపై, పార్టీ వర్గాల్లో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. ప్రత్యర్థులపై ఎదురుదాడి చేయడంలో నిష్ణాతుడైన కేశవ్, ఎందుకో నిర్లప్తంగా ఉండటం పార్టీ నేతలను విస్మయపరుస్తోంది. వీరిద్దరికంటే మంత్రి సత్యకుమార్ యాదవ్ ఒక్కరే, జగన్‌పై నేరుగా ఎదురుదాడి చేస్తున్నారని పార్టీ వర్గాలు గుర్తు చేస్తున్నారు.

ఇటీవలి కాలంలో కార్పొరేషన్ పదవులు తీసుకున్న నేతలు సైతం, వైసీపీపై ఎదురుదాడిలో విఫలమవుతున్నారన్న వ్యాఖ్యలు పార్టీ వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే వీరిలో ఆనం వెంకట రమణారెడ్డి, లంకా దినకర్, విజయ్‌కుమార్, అనిమిని రవినాయుడు, జి. కోటేశ్వరరావు, జీవీ రెడ్డి వంటి అతికొద్దిమంది మాత్రమే వైసీపీపై ఎదురుదాడి చేస్తున్నారని, మిగిలిన వారంతా అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. ఇక ప్రభుత్వ చీఫ్ విప్ జి.ఆంజనేయులు ఒక్కరే వైసీపీపై ఎదురు దాడి చేస్తున్నట్లు కనిపిస్తోంది.

### పవన్ మౌనం

ఇక డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం.. వైసీపీ అధినేత జగన్ విమర్శలపై మౌనంగా ఉండటంపై, కూటమిలో విస్మయం వ్యక్తమవుతోంది. గతంలో జగన్‌పై విరచుకుపడిన ఆయన, ఇప్పుడు జగన్ విమర్శలపై స్పందించకపోవడంపై విస్మయం వ్యక్తమవుతోంది. సీఎం చంద్రబాబునాయుడు సందర్భానుసారంగా జగన్‌పై విమర్శలు సంధిస్తుంటే, మంత్రి లోకేష్ జగన్‌పై నేరుగా ఎదురుదాడి చేస్తున్నారు. కానీ జనసేన దళపతి పవన్ మాత్రం మునుపటి మాదిరిగా, జగన్‌పై విరుచు కుపడక పోవడంపై, కూటమి వర్గాల్లో విస్మయం వ్యక్తమవుతోంది. నిజా నికి జనసేనకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలెవరూ వైసీపీపై విరుచుకు పడకపోవడాన్ని, కూటమి శ్రేణులు ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు.



అటు బీజేపీ సైతం వైసీపీ నేతలు, ఆ పార్టీ అధినేత జగన్‌పై ఎదురుదాడి చేయకపోవడంపై విస్మయం వ్యక్తమవుతోంది. ఎంపి సీఎం రమేష్, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, పాతూరి నాగభూషణం, నాగోతు రమేష్, జయప్రకాష్ మాత్రమే వైసీపీపై ఎదురుదాడి చేస్తుండటం ప్రస్తావనార్హం. కాకినాడ జిల్లాలో ఎంపి ఉదయ్ శ్రీనివాస్ సహా, జనసేన ఎమ్మెల్యేలంతా మౌనరాగం ఆలపించడాన్ని ప్రస్తావిస్తున్నారు. వీరిలో కొందరు వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడితో అంటకాగుతున్నారన్న ఆరోపణలు కూడా లేకపోలేదు.

ప్రధానంగా మచిలీపట్నం ఎంపి, గత వైసీపీ సర్కారులో జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరున్న బాలశౌరి కూడా, ఇప్పటివరకూ జగన్‌పై ఒక్క విమర్శ చేయకపోవడాన్ని కూటమి కార్యకర్తలు ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు. నిజానికి వైసీపీ అధినేత జగన్‌కు సంబంధించి బాలశౌరికి తెలిసినన్ని రహస్యాలు మరెవరికీ తెలియవంటున్నారు. అయినప్పటికీ బాలశౌరి వైసీపీ అధినేత జగన్ రహస్యాలపై పెదవి విప్పకపోవడంపై విస్మయం వ్యక్తమవుతోంది.

కాగా.. టీడీపీ సీనియర్లు, గతంలో మంత్రులుగా పనిచేసిన వారంతా మౌనంగా ఉండటం ప్రస్తావనార్హం. ఏదైనా అంశానికి సంబంధించి వారిని స్పందించాలని, పార్టీ ఆఫీసు నుంచి ఫోన్ వచ్చిన సందర్భంలో.. 'మేం ఎందుకు? ఫలానా మంత్రితో మాట్లాడించండి' అంటూ నిష్ఠూరపు స్వరాలు వినిపిస్తున్న పరిస్థితి. ఏతావతా.. ఇటు పదవులు తీసుకున్న వారు, అటు పదవులు రాని సీనియర్లు.. వైసీపీ చేసే ఆరోపణాస్త్రాలపై జమిలిగా మౌనరాగం ఆలపిస్తున్న వైచిత్రి.

గతంలో జిల్లాలు, రీజియన్ మీడియా కో ఆర్డినేటర్ల వ్యవస్థ పార్టీలో బలంగా ఉండేది. జిల్లా-రాష్ట్ర స్థాయిలో ప్రత్యర్థులు చేసే విమర్శలపై, ఎప్పటికప్పుడు మానటరింగ్ చేసే వ్యవస్థ ఉండేది. మండతల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పార్టీపై వచ్చే విమర్శలపై పర్యవేక్షణ ఉండేది. టీడీ జనార్దన్, మాల్యాద్రి వంటి సీనియర్లు వాటిని పర్యవేక్షించేవారు. జిల్లాల్లో మీడియా కో ఆర్డినేటర్లకు ఎప్పటికప్పుడు సందేశాలు వె ళ్లడంతో, ఆయా నాయకులు వెంటనే స్పందించేవారు. ఇప్పుడు పార్టీ అధికారం లోకి రావడంతో ఆ వ్యవస్థ పనిచేస్తున్నట్లు కనిపించలేదనడానికి.. నేతల మౌనరాగమే నిదర్శనంగా కనిపిస్తోంది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ॥ శుక్రవారం 20, డిసెంబర్ 2024

డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,85,450

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మార్తి సుబ్రమణ్యం

సంపాదక సారథ్యంలో





బోడేపూడి సుబ్బారావు (BSR)

సారథ్యంలో



3

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 20, డిసెంబర్ 2024

# గాంధీ పేరుతో కాంగ్రెస్ నేతల దౌర్జన్యం!

- 50 ఏళ్ళు అవినీతితో పాలించారు
- ఇక చెల్లవ్ మీ వ్యవహారాలు
- సొంత పేర్లతో మెసలుకోండి
- రాజీవ్, ప్రియాంకపై బీజేపీ నేత సోము వీర్రాజు ఫైర్

విజయవాడ, మహానాడు: కాంగ్రెస్ పార్టీ కపట నాటకాలతో గాంధీ పేరు పెట్టుకోవడం,అంబేద్కర్ పేరుని వినియోగించుకోవడం కొన్ని వర్గాల ఓటు బ్యాంక్ వినియోగించుకొని 50 ఏళ్ళు అవినీతితో పరిపాలించారు.. కాంగ్రెస్ పాలనలో దేశం అన్ని రంగాలలో వైఫల్యం చెందింది. 1952, 54లో పార్లమెంట్ ఎన్నికల్లో అంబేద్కర్ ఓడించారు. భారతీయ జనతా పార్టీ(బీజేపీ) మాత్రం అంబేద్కర్ కి భారత రత్న ఇవ్వడం, పార్లమెంట్ లో ఫోటో ఉంచడం వంటి గొప్ప కార్యక్రమాలు చేసింది. వారున్న ప్రాంతాల్లో పంచతీర్థాల పేరుతో గౌరవించిన పార్టీ బీజేపీ. ఇలాంటివి కాంగ్రెస్ చేయకపోవడంతోపాటు మళ్ళీ అమిత్ షా ని రాజీనామా చేయమనడం దుర్మార్గపు ఆలోచన అని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు కాంగ్రెస్ పై మండిపడ్డారు. ఈ మేరకు ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు.

సొంతపేరు పెట్టుకోలేని వ్యక్తులు, అవినీతి రాజకీయాలు మతతత్వ రాజకీయాలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ చేస్తున్నారని దుమ్మెత్తిపోశారు. ఇకనైనా నాటకాలు ఆపండి.. ఒడిశాకు చెందిన సారంగ ఎంపీ ని తోసివేయటం చాలా బాధాకరం. నిస్వార్థ పరుడు అయిన వ్యక్తి పై దాడి చేశారు. శరద్ పవార్ లాంటి వ్యక్తులు మీతో పనిచేయలేక బయటకి




వచ్చి మళ్ళీ కాంగ్రెస్‌తో చేతులు కలపటం అంబేద్కర్‌ని వ్యతిరేకిస్తున్నట్టేనని మండిపడ్డారు.

జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జల్ జీవన్ పథాకాన్ని నిర్వీర్యం చేశారు. పవన్ కల్యాణ్ మంత్రి వర్గంలో జలజీవన్ మిషన్ అనే ఒక పెద్ద కార్యక్రమాన్ని తీసుకున్నారు. జల్ జీవన్‌కు పవన్ ప్రాధాన్యం ఇవ్వడం సర్వదా అభినందనీయం.. జలజీవన్ మిషన్ అనేది ఒక భావన కాదు మనకున్న నదుల అనుసంధానంతో ప్రతి ఇంటికి నీరు అందించే గొప్ప కార్యక్రమమని వీర్రాజు ప్రశంసించారు. కేంద్రం నుంచి వస్తున్న నిధులని రాష్ట్రం సక్రమంగా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తోంది. సమావేవంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ పాల్గొన్నారు.

# ఏ తప్పు జరిగినా అధికారులదే బాధ్యత

- మీరు కూడా గురుకులాలు సందర్శించాలి
- ప్రభుత్వ పాఠశాలల్లో సంఖ్య తక్కువ అవుతున్న మాట వాస్తవం
- శాసన మండలిలో గురుకులాలపై జరిగిన స్వల్పకాలిక చర్చ అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానాలు

హైదరాబాద్,మహానాడు: తెలంగాణలోని గురుకుల పాఠశాలల పై చర్చ జరిగింది. గురుకులాలు ప్రారంభించాం అని చెప్పారు. 327 బీసీ గురుకులాలు ఉంటే 21 సొంత భవనాలు ఉంటే మిగిలినవి ప్రైవేట్ భవనాల్లో ఉన్నాయి. దసరా సెలవుల అనంతరం గురుకులాలకు తాళాలు వేస్తే, విద్యార్థి నాయకుడిగా ప్రభుత్వంతో మాట్లాడి 50 శాతం అద్దెలు చెల్లించి మౌలిక వసతులు కల్పించాలని చెప్పాం.

కరీంనగర్ జిల్లాలో 33 బీసీ గురుకులాలు ఉంటే ఒక్కటే ప్రభుత్వ భవనం ఉంది..మిగిలినవి ప్రైవేట్ ఉన్నాయి. అక్కడ 5 సంవత్సరాలు గత ప్రభుత్వంలో మంత్రి గా ఉన్న వారు కనీసం భవనాలు నిర్మించలేకపోయారు. గతంలో ఇంజనీరింగ్ కాలేజీ లలో, షెడ్లలో గురుకులాలు ఏర్పాటు చేశారు. సభ్యుల సలహాలు ప్రభుత్వంతో చర్చిస్తాం. ప్రభుత్వ పరంగా ఇన్ని చర్యలు తీసుకుంటున్న ఫుడ్ పాయిజన్ కేసులు ఎందుకు జరుగుతున్నాయని ఆందోళన ఉంది.

ఫుడ్ కమిటీలు వేసాం.ఎక్కడైనా ఏ తప్పు జరిగినా అధికారులదే బాధ్యత. జిల్లా కలెక్టర్ల మీటింగ్‌లో ముఖ్య మంత్రి కచ్చితంగా గురుకులాలు పరిశీలించాలని, నెలలో ఎన్ని గురుకులాలు తిరిగారు అని వారి షెడ్యూల్ పరిశీలిస్తామని చెప్పారు. రాజకీయ విమర్శలు కాదు. మీరు కూడా గురుకులాలు సందర్శించాలి. ప్రభుత్వం అన్ని గురుకులాల్లో కామన్ డైట్ ఏర్పాటు చేశాం. నిపుణుల ఆధ్వర్యంలో గురు కులాలు డైట్ మెనూ ఏర్పాటు చేశాం. 40 శాతం డైట్ చార్జీలు పెంచాం. అడ్మిషన్లు పూర్తి చేశాం. ప్రభుత్వం 216 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నాం. స్కూల్‌లో అడ్మిషన్ ప్రక్రియలో కాంపిటీషన్ చాలా ఉంది.

పెద్దాపూర్ గురుకులలో పాము కాదు. ఇంకా ఏం జరిగిందో తెలియదు. అస్వస్థతకు గురయ్యారు. నిఖిల్ హాస్పిటల్ లో ఉన్నారు. ఆరోగ్యంగా ఉన్నారు. చికిత్స పొందుతున్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు పిల్లలాగా చూసుకోవాలి. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించాం. ఇంకా మీ నియోజకవర్గాల్లో బాత్రూమ్, వంట గదులు ,ఎలక్ట్రిసిటీ ఇతర మౌలిక సదుపాయాలు లేకపోతే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలి. ప్రతి సంవత్సరం గురుకులాల మీద



సమీక్ష చేసుకుందాం.

గురుకులాలు విద్యార్థుల మీద రాజకీయాలు వద్దు. ప్రభుత్వ పాఠశాలల్లో సంఖ్య తక్కువ అవుతున్న మాట వాస్తవం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి అంటే నామోషీ అనే పదం తొలగించినప్పుడే వ్యవస్థ బాగుపడుతుంది. అందరి పిల్లలు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతారు. రాజకీయ నాయకులే కాదు. అధికారులు కూడా ప్రైవేట్‌లో చదివిస్తున్నారు. 2023-24 లో 18 లక్షల మంది విద్యార్థులు ఉంటే, అంతకు ముందు 20 లక్షల మంది ఉన్నారు. టీచింగ్ స్టాఫ్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ రాసి ఎన్నో పరీక్షలు పాస్ అయి వచ్చారు.

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేస్తున్నా. మీ వృత్తిని మీరు సగర్వంగా నిర్వహించాలి. మీ పిల్లలగా చూసుకోవాలి. మొత్తం 250 ళ్లలో 25 ఎకరాల స్థలంలో 150-200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కడుతున్నాము. బలహీన వర్గాల నుండి వచ్చిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల గొంతుగా ప్రభుత్వంలో వినిపిస్తున్న. 8 లక్షల మంది పిల్లలకు మార్గదర్శకత్వంగా ఉండాలి. సప్లై చేసే వారు కూడా పారదర్శకంగా ఉండాలి.

2004-14 మధ్య గ్రీన్ ఛానెల్ ద్వారా మెస్ చార్జీలు ఉండేవి. కానీ గత ప్రభుత్వంలో గ్రీన్ ఛానెల్ ద్వారా మెస్ ఛార్జీలు బంద్ చేశారు. అందుకే ఇబ్బందులు వచ్చాయి. మా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మెస్ ఛార్జీలు,అద్దె భవనాల అద్దెలు ప్రతి నెల 10 వ తేది లోపు చెల్లించాలని భావిస్తున్నాం. అన్ని గురుకులాల్లో క్రీడా సామాగ్రి, మందులు అన్ని సరఫరా చేస్తున్నాం.

# కేటీఆర్‌పై రేవంత్ రెడ్డి దురుద్దేశపూరిత పగ

- టిఆర్ఎస్ సీనియర్ నేత డాక్టర్ శ్రవణ్ ఆగ్రహం

హైదరాబాద్, మహానాడు: టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బరితెగించి దురుద్దేశ పూర్వకంగా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ శ్రవణ్ దాసోజు మండిపడ్డారు. సొంత వైఫల్యాలను కప్పి పుచ్చుకోవటానికి ఫార్ములా రేస్ వ్యవహారంలో కేటీఆర్‌పై కేసులు పెట్టించారని విమర్శించారు.



ఇది రేవంత్ రెడ్డి తిరోగమన మనస్తత్వాన్ని బయట పెడుతోందని దుయ్యబట్టారు.'కేటీఆర్‌పై రేవంత్ రెడ్డి చేసిన నిరాధార ఆరోపణలు పూర్తిగా దురుద్దేశంతో కూడుకున్న వన్నారు. ఇది ప్రజలను తప్పుదోవ పట్టించడానికి మరియు తన స్వంత అసమర్థత నుండి దృష్టి మరల్చడానికి రూపొందించబడిన రాజకీయ దుష్ప్రచారం తప్ప మరొకటి కాదని వ్యాఖ్యానించారు.

కేటీఆర్ ఎల్లప్పుడూ చిత్తశుద్ధితో వ్యవహరించారు మరియు తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగానికి పూర్తి ప్రోత్సాహం ఇచ్చారన్నారు. "కెటిఆర్ దూరదృష్టితో కూడిన నాయ కత్వంలో తెలంగాణ ప్రపంచ పెట్టుబడి గమ్యస్థానంగా అవతరిం చిందని పేర్కొన్నారు. ఆయన అవిశ్రాంత ప్రయత్నాలు గణనీయమైన రీతిలో అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించాయని పేర్కొన్నారు. ఎలక్ట్రికల్ వాహనాల రంగంలో తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేయటంతో పాటు మన యువతకు అర్థవంతమైన ఉపాధి అవకాశాలను సృష్టించాయన్నారు. ఆయనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారం తెలంగాణ ప్రగతికి, ఆకాంక్షలకు అవమానం అని వ్యాఖ్యానించారు.

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బహిరంగ చర్చలో పాల్గొనేందుకు రేవంత్ రెడ్డి నిరాకరించడాన్ని డాక్టర్ శ్రవణ్ ప్రశ్నించారు. "రేవంత్‌కు తాను చేసిన ఆరోపణలపై నిజంగా నమ్మకం ఉంటే, బహిరంగంగా మరియు పారదర్శకంగా చర్చకు ఎందుకు దూరంగా ఉన్నాడు? సత్యాన్ని ఎదుర్కోవటానికి అతని అయిష్టత అతని వాదనల యొక్క పొత్తును మరియు అతని తిరోగమన శైలి రాజకీయాలను బహిర్గతం చేస్తుంది" అని విమ ర్శించారు. కె.టి.ఆర్ ప్రతిష్టను దిగజార్చే రాజకీయ ప్రేరేపిత ప్రయత్నాలు ఘోరంగా విఫలమవుతాయని డాక్టర్ శ్రవణ్ విశ్వాసం వ్యక్తం చేశారు. "రాష్ట్ర అభివృద్ధి మరియు శ్రేయస్సు కోసం కేటీఆర్ చేసిన అమూల్యమైన కృషి తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. రేవంత్ రెడ్డి ప్రతీకార రాజకీయాలకు ఎదురు దెబ్బ తగులుతుందని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమంపై దృష్టి సారించే నాయకులకు విలువ ఇస్తుందని, చిల్లరగా వ్యవహరిస్తూ పగబట్టే రాజకీయాలు చేసే వారికి ఇవ్వదని " అని డాక్టర్ శ్రవణ్ నొక్కి చెప్పారు.

# సీఎంఆర్ఎఫ్‌తో ప్రాణాలు కాపాడుతున్నాం..

- మంత్రి వాసంశెట్టి సుభాష్

అమరావతి, మహానాడు: సీఎంఆర్ఎఫ్ లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసీ) ద్వారా ఎందరో పేద ప్రజల ప్రాణాలను కాపాడగలుగుతున్నామని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, వైద్య బీమా సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో గురువారం తూర్పుగోదావరి జిల్లా కోడూరుపాడు రూరల్ మండలం అల్లవరానికి చెందిన తలసేమియాతో బాధ పడుతున్న పాటి యామినికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ రూ.10 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసీ) చెక్కును మంత్రి సుభాష్ ఆమె తండ్రి శ్రీనివాసరావు స్వయంగా అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. అదేవిధంగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం త్వరితగతిన అందిస్తోందని తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్య చికిత్స చేయించుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తోందన్నారు.

ఈ మేరకు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వైద్యం, విద్యకు పెద్దపీట వేస్తోందన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న



లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి వాసంశెట్టి సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం కప్ క్రీడా పోటీల్లో కారిన రక్తం

- క్రీడాకారుల బాహాబాహీ
- కోచ్ తలకు గాయం
- హుస్నాబాద్ మద్దూరు చెట్ల మధ్య ఘర్షణ
- మ్యాచ్ ముగిసిన అనంతరం ఆవేశాలకులోనైన ఇరుజట్ల అభిమానులు
- పరిస్థితి ఉద్రిక్తం కావడంతో అభిమానులను చెదరగొట్టిన పోలీసులు

సిద్దిపేట: సీఎం కప్ క్రీడా పోటీల్లో క్రీడాకారులకు మధ్య ఘర్షణ చెలరేగింది. దీంతో ఒకరినొకరు కొట్టుకునే స్థాయిలోకి గొడవ వెళ్ళింది. ఈరోజు జట్లకు చెందిన అభిమానులు క్రీడాకారులు ఒకరిపై ఒకరు కుర్చీలను విసిరేసుకున్నారు.

సీఎం కప్ క్రీడల్లో భాగంగా సిద్దిపేట డిగ్రీ కళాశాల మైదానంలో జరుగుతున్న క్రీడా పోటీల్లో గురువారం కబడ్డీ ఫైనల్






మ్యాచ్ హుస్నాబాద్ మద్దూరు జట్ల మధ్య జరిగింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఆటగాళ్లు క్రమశిక్షణ లేకుండా ఒకరికి ఒకరు స్లెడ్జింగ్ కు పాల్పడడంతో ఆవేశానికి లోనయ్యారు.

ఈ మ్యాచ్లో హుస్నాబాద్‌పై మద్దూరు జట్టు విజయం సాధించింది. అంతకుముందు మద్దూరు జట్టుపై హుస్నాబాద్ కబడ్డీ జట్టు ఆటగాళ్లు అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో మద్దూరు ఆటగాళ్లు తాము మ్యాచ్ గెలిచి సత్తా చాటామని వ్యాఖ్యానించడంతో మ్యాచ్ ముగిసిన అనంతరం ఇరుజట్ల ఆటగాళ్లు ఒకరినొకరు దుర్భాషలాడుకోవడంతో గొడవ ప్రారంభమైంది. దీంతో ఇరుజట్ల ఆటగాళ్లు కుర్చీలతో కొట్టుకున్నారు. దీంతో గొడవ పెద్దదిగా మారింది.

గొడవలో హుస్నాబాద్ కోచ్ నాగరాజు తలకు దెబ్బలు తగిలి రక్తం కారింది.పోలీసులు వచ్చి క్రీడాకారులను అభిమానులను చెదరగొట్టారు. అనంతరం పోలీసులు క్రీడా ఉపాధ్యాయులు, హుస్నాబాద్ మద్దూరు చెందిన నాయకులు ఇరుజట్ల ఆటగాళ్ల ను సముదాయించారు. అనంతరం నిర్వాకులు ఇరు జట్లకు బహుమతులను అందజేశారు.

# ఉద్యమంలో రాజకీయ ప్రయోజనం పొందిన వారికే ఎక్కువ పేరు

- చరిత్ర చదువుకుంటూనే భవిష్యత్తు ం తరాలకు మంచి సందేశం ఇవ్వగలం
- డిజిటల్ మీడియా కారణంగా పుస్తకాల ప్రాధాన్యత తగ్గిపోతోంది
- హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్: తమ కలం, గళం ద్వారా సమాజానికి చైతన్యాన్ని అందించడంతో పాటు ప్రజా పోరాటాలు చేసిన కవులు, కళాకారుల పేర్లు బుక్ ఫెయిర్ వేదికలకు పెట్టడం ద్వారా సందేశాన్ని ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తెలంగాణ బిల్లు పెట్టినప్పుడు, పోరాటంలో అమరులైన వారి గురించి చరిత్రలో కొంత నిర్లక్ష్యం ఉంటుందని మాట్లాడారు.

సాయుధ రైతాంగ పోరాటం, తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో కూడా చరిత్ర కొంత వక్రీకరణకు గురైంది. తెలంగాణ ఉద్యమంలో సమిదలైన వారి కంటే రాజకీయ ప్రయోజనం పొందిన వారికే ఎక్కువ పేరు వచ్చింది. తెలం గాణ ఉద్యమంలో పోరాటంలో చేసిన వారి పేర్లు చరిత్రలో ఉండాలి. చదివిన పుస్తకాలు, చైతన్య పరిచిన గానం నుంచి క్రోడీకరించి, నేను ఉమ్మడి ఏపీ అసెంబ్లీలో తెలంగాణ బిల్లు పైన మాట్లాడాను.





సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో డిజిటల్ మీడియా కారణంగా పుస్తకాల ప్రాధాన్యత తగ్గిపోతోంది. హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను నిర్వహించడం ద్వారా వచ్చే తరానికి స్ఫూర్తిని స్తున్నారు. చరిత్ర చదువుకుంటూనే భవిష్యత్తు తరాలకు మంచి సందేశం ఇవ్వగలం. హైదరాబాద్ బుక్ ఫెయిర్ ను రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా ప్రోత్సహిస్తుంది. మంచి సందేశం ఇవ్వడం కోసమేబుక్ ఫెయిర్‌లో నేను, మా మంత్రులు పాల్గొన్నాం.

సామాజిక చైతన్యం, సమాజంలో వచ్చే మార్పులపై చర్చించడానికి బుక్ ఫెయిర్ మంచి వేదికగా ఉంటుంది. కొత్త తరానికి తెలిసింది గూగుల్ మాత్రమే. చరిత్రకారులు రాసిన పుస్తకాలు చదవడం ద్వారా, చరిత్రలో కనుమరుగైన వారికి చరిత్ర తెలుస్తుంది. పోరాడి అమరులైన వారి గురించి చరిత్ర కారులు రాస్తేనే తెలుస్తుంది. తమకనుకూలంగా రాయించుకున్న చరిత్ర నే, అసలైన చరిత్ర అని గత పదేళ్ల నుంచి కొందరు ప్రచారం చేయించుకుంటున్నారు.


చరిత్రకారులను గుర్తించుకోవడం కోసమే తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నాం. కాళోజీ, దాశరథి లాంటి కవులెందరో తెలంగాణ తొలి ఉద్య మానికి స్ఫూర్తి ఇచ్చారు. అందె శ్రీ, గూడ అంజయ్య, గద్దర్ లాంటి వారు మలి తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ఇచ్చారు. నిజమైన చరిత్రను తెలియజేయడానికి ఏర్పాటైన పుసక్త ప్రదర్శనకు రాష్ట్ర ప్రభుత్వం సముచిత గౌరవం ఇస్తుంది.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
4
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 20, డిసెంబర్ 2024

# నిద్రలో నిఘా... దర్జాగా దొంగతనాలు!

- గొల్లుమంటున్న బాధితులు

**తాడేపల్లి, మహానాడు:** రాజధాని ముఖద్వారం.. తాడేపల్లిలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. దీంతో తాడేపల్లి వాసులు భయాందోళనలకు గురవుతున్నారు. మొన్న చైన్స్ స్నాచింగ్, నిన్న వాహనాల్లో బ్యాటరీలు దొంగతనాలు జరిగాయి. తాజాగా గురువారం తాడేపల్లి 17వ వార్డు రైల్వే బ్రిడ్జి అండర్ పాస్ వద్ద కారు అద్దాలు పగలగొట్టి కారులో టేప్ రికార్డర్ దొంగతనం జరిగింది. పోలీసులు పట్టించుకోకపోవడంతో దొంగలు ఎంతో ధీమాగా, దర్జాగా దొంగతనాలు చేసుకుంటూ వెళ్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాడేపల్లిలో మళ్లీ పాత రోజులు మొదలయ్యాయా అని భయభ్రాంతులవుతున్నారు. నిత్యం రాత్రి వేళల్లో పోలీసు బీట్లు సక్రమంగా నిర్వహిస్తే ఇలాంటి ఘటనలు జరగవని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఉన్నతాధికారులైనా పట్టించుకొని, నిఘాని పటిష్ఠం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.









# లంచంతో భూ పట్టాలు మార్చిన రెవెన్యూ అధికారి!

- వ్యాపారం పేరుతో రూ. 96 లక్షలకు టోకరా!
- గ్రీవెన్స్‌లో బాధితుల ఫిర్యాదులు
- అర్జీలు స్వీకరించిన చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ఏపీసీఓజీఎఫ్ఎల్ చైర్మన్ గండి బాబ్జి

**మంగళగిరి, మహానాడు:**

చిత్తూరు జిల్లా ఎస్.ఆర్ పురం మండలం కొత్తపల్లి మిట్ట గ్రామానికి చెందిన సి. చంద్రబాబు అనే వ్యక్తి గురువారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యా లయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి విచ్చేశారు. తన అర్జీని ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. దామర గుంట కుమార్ అనే వ్యక్తి వ్యాపారం కోసమని తన వద్ద రూ. 96 లక్షలు తీసుకొని తిరిగి డబ్బులు ఇవ్వకుండా తనను ఇబ్బంది పెడుతున్నారని.. తాను ఇచ్చిన డబ్బులతో ఆస్తులు కొనుక్కొని డబ్బులు ఇవ్వమంటే తనను బెదిరిస్తున్నారని.. ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ఏపీసీవోజీఎఫ్ఎల్ చైర్మన్ గండి బాబ్జి లకు తన ఆవేదనను వ్యక్తం చేశారు. అతనిపై చర్యలు తీసుకొని తనకు తన డబ్బులు తిరిగి ఇప్పించాలని కోరారు.

- తమకు పిత్రార్జితంగా వచ్చిన భూమిని రెవెన్యూ అధికారులు లంచం తీసుకొని మరొకరి పేరుమీదకు మార్చారని, అక్రమంగా తమ భూమిని మరొకరి పేరుమీదకు మార్చిన తహశీల్దార్ ఎల్. వరద కిశోర్ రెడ్డిపై చర్యలు తీసుకొని తమ భూమిని తమ పేరుపై ఆన్ చేయాలని కడప జిల్లా ముద్దనూరు మండలం చెన్నారెడ్డి పల్లె గ్రామానికి చెందిన సిద్దన వెంకట లక్షుమ్మ నేడు గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేశారు.
- నంద్యాల జిల్లా, బనగానపల్లె మండలం ఎనకల్ల గ్రామానికి చెందిన బొల్లి మధు, సౌభాగ్యమ్మలు విజ్ఞప్తి చేస్తూ.. బొల్లి తిమ్మయ్య పేరు మీద ఉన్న భూమిని వారసులమైన తమకు దక్కకుండా అక్రమంగా నాగ మల్లయ్య అనే వ్యక్తి ఆక్రమించుకొని పాస్ పుస్తకాలు తెచ్చుకున్నారని.. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
- కిర్గిస్తాన్‌లో ఎంబీబీఎస్ చదువుతున్న తన కుమార్తెకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ద్వారా తమ కుమార్తె చదువుకు ఆర్థిక సాయం చేయాలని బాపట్ల జిల్లా బాపట్ల మండలం ప్యాడిసన్ పేటకు చెందిన సాల్మన్ విజ్ఞప్తి చేశారు.
- గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం సిరిపురం గ్రామానికి చెందిన హనుమంతరావు విజ్ఞప్తి చేస్తూ.. తన పెద్ద నాన్న కుమారుడు తమకు రావాల్సిన భూమిని తమకు తెలియకుండా అతని పేరుపై పాస్ పుస్తకాలు తెచ్చుకున్నాడని.. దాన్ని రద్దు చేసి తమ భూమిని తమకు ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.
- ప్రకాశం జిల్లా, బల్లికురవ మండలం కె. రాజుపాలెం గ్రామానికి చెందిన బొల్లే పల్లి సత్యనారాయణ విజ్ఞప్తి చేస్తూ.. తన స్థలంలో అక్రమంగా డ్రైన్ పైప్ వేశారని.. దాన్ని తొలగించమంటే తొలగించడంలేదని.. దీనిపై అధికారులు కూడా డ్రైన్ పైప్ వేసిన వారికి చెప్పినా వారు దాన్ని పట్టించుకోవడంలేదని.. దయచేసి తమ స్థలంలో వేసిన డ్రైన్ పైప్ ను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
- నెల్లూరు జిల్లా, కొండాపురం మండలం తూర్పు యర్రబల్లి గ్రామానికి చెందిన చేబ్రోలు రాజగోపాల్ విజ్ఞప్తి చేస్తూ.. తన పొలాన్ని వెబ్‌ల్యాండ్‌లో ఆన్‌లైన్ చేయడంలో తప్పులు దొర్లాయని వాటిని సరిచేసి తన భూ సమస్యలను పరిష్కరించాలని రాజగోపాల్ గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేశారు.







# ఏపీలో సైబర్ నేరాలపై 533 కేసులు!

- లోక్‌సభలో ఎంపీ మహేష్ కుమార్ ప్రశ్నకు మంత్రి జితిన్ ప్రసాద సమాధానం

**దిల్లీ/ ఏలూరు, డిసెంబరు 19:** గత ఐదేళ్లలో సైబర్ మోసాలకు సంబంధించి అవగాహన పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిందని, సైబర్ మోసాలకు సంబంధించి తీసుకున్న చర్యలపై పార్లమెంట్ శీతకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్‌సభలో ప్రశ్నించారు. దీనికి ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమాధానం ఇచ్చారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో "క్రైమ్ ఇన్ ఇండియా" సైబర్ మోసాలకు సంబంధించిన నేరాలపై డేటాను సేకరిస్తుందని, ఆ డేటా ప్రకారం 2018 నుంచి 2022 వరకు సైబర్ మోసాలపై ఏపీలో 533 కేసులు నమోదు కాగా, 255 ఛార్జ్ షీట్లు దాఖలు చేసినట్లు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 56 కేసులు నమోదైనట్లు మంత్రి తెలిపారు.

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 'లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ'ల ద్వారా నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటా యని, సైబర్ స్టాకింగ్, సైబర్ వేధింపుల కోసం సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే వ్యక్తులపై ఆ ఏజెన్సీలు చట్టపరమైన చర్యలు తీసుకుంటాయని మంత్రి బదులి చ్చారు. ఆన్‌లైన్ సైబర్ ఫిర్యాదులను నమోదు చేయడంలో సహాయం పొందడానికి టోల్ ఫ్రీ నంబర్ '1930' అందు బాటులో ఉందని, హెల్ప్ లైన్ నంబర్ గురించి అవగాహన కల్పించడానికి, సంక్షిప్త సందేశాలు, ట్విట్టర్, ఫేస్ బుక్ , ఇంస్టాగ్రామ్ ద్వారా ప్రచారం చేస్తున్నట్లు మంత్రి వివ రించారు.



# ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనం కొనసాగింపు

- రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలోని రూ. 5,000 ఆదాయం లేని మస్జీద్‌ల ఇమాములు, మౌజన్ లకు గౌరవ వేతనాన్ని కొనసాగిస్తూ జీవో నెంబర్. 131 ను గురువారం జారీ చేసిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. ఇమామ్ ల గౌరవ వేతనాన్ని రూ. 10,000, మౌజన్ల గౌరవ వేతనాన్ని రూ. 5,000 ప్రకారం కొనసాగిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. రాష్ట్రంలోని 5 వేల మస్జీద్ లకు ప్రభుత్వం కల్పించే గౌరవ వేతనం కొనసాగింపు అందుతుందని మంత్రి తెలిపారు. గౌరవ వేతనం కొనసాగింపు ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 5,000 ఆదాయం లేని మస్జిద్ ల ఇమాములు మౌజన్ లకు గౌరవ వేతనం కొనసాగించడానికి సంవత్సరానికి రూ.90 కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తున్నట్టు తెలిపారు.

ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతతో ముందుకు సాగుతున్న దన్నారు. గత ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమానికి అడుగడుగునా విఘాతం కల్పించి, మైనారిటీ సంక్షేమాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. వక్ఫ్ బోర్డు ఏర్పాటులో కూడా గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ఏర్పడిన గందరగోళాన్ని, పరిపాలన శూన్యతపై కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి నియమ నిబంధనలకు అను గుణంగా పటిష్ఠమైన వక్ఫ్ బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు, అన్యాక్రాంత మైన ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో,ప్రణాళికాబద్ధమైన చర్యలను అమలు చేస్తున్నట్టు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వివరించారు.



### కోర్టుల పనితీరుపై సమీక్ష

రాష్ట్రంలోని ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు, ప్రత్యేక కోర్టుల పని తీరుపై రాష్ట్రన్యాయ మైనార్టీసంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్ష చేశారు. గురువారం వెలగపూడి సచివాల యంలోని తన పేషీలో న్యాయశాఖ కార్యదర్శి జి.ప్రతిభా దేవి, ముఖ్య అధికార బృందంతో మంత్రి కూలం కషంగా చర్చించారు.



## జనవరి 1న పల్నాడుకు
# సీఎం చంద్రబాబు

**పల్నాడు, మహానాడు:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జనవరి ఒకటో తేదీన పల్నాడు జిల్లా గురజాల మండలం పులిపాడు వెళ్ళనున్నారు. అక్కడ జరిగే పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులు పులిపాడుకు వచ్చి, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి దైద బిలం శైవక్షేత్రానికి వెళ్లనున్నట్టు సమాచారం.

# మంచినీటి సమస్య లేకుండా చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట, మహానాడు:** నియోజకవర్గంలో ఏ గ్రామంలోనూ మంచి నీటి సమస్య లేకుండా చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలమూరు మండలం మూలస్థానం గ్రామంలో 37.10 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఓ ఎచ్ ఎస్ ఆర్ ట్యాంక్ (వాటర్ ట్యాంక్)కు ఆయన శంకుస్థాపన



చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ మంచి నీరు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. మూలస్థానం గ్రామంలోనే కాదని మొత్తం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని సత్యానందరావు తెలిపారు.

# ఎస్‌బీఐ ఎండీగా తెలుగు వ్యక్తి రామ మోహన్ రావు

**న్యూఢిల్లీ:** బ్యాకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ ఎండీగా తెలుగు వ్యక్తి రామ మోహన్ రావును నియమిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.



ప్రస్తుతం ఎస్‌బీఐ డిప్యూటీ ఎండీగా ఉన్న ఆయన మూడేళ్ల పాటు కొనసాగనున్నట్టు పేర్కొంది. సంస్థ ప్రస్తుత ఛైర్మన్ సీఎస్ శెట్టి కూడా తెలుగు వారే. రామ మోహన్ రావు ఎండీగా బాధ్యతలు స్వీకరిస్తే ఎస్‌బీఐ చరిత్రలో ఒకేసారి రెండు కీలక పదవులను తెలుగువారు అధిష్ఠించినట్టు అవుతుంది.

# వైసీపీ నేతలపై కేసు!

**అమరావతి, మహానాడు:** గుంటూరులో వైస్సార్సీపీ నేతలపై కేసు నమోదు అయింది. పట్టాభిపురం పీఎస్ లో వైసీపీ నేత అంబటి రాంబాబుపై పోలీసులు కేసు నమోదు చేశారు. పీఎస్ లో నిరసన తెలియజేయటంతో కేసు పెట్టారు. సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో వైసీపీ ఫిర్యాదుపై చర్యలు తీసుకోవడం లేదంటూ అంబటి నిరసన తెలిపిన విషయం విదితమే. పోలీసుల విధులకు ఆటంకం కలిగించారంటూ కేసు నమోదు అయింది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 20, డిసెంబర్ 2024

## మొగిలయ్య మరణం సంగీత సాహిత్య రంగానికి తీరని లోటు

● **సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, మహానాడు: తెలంగాణ జానపద కళాకారుడు పస్తం మొగిలయ్య మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బేడ బుడగ జంగాల జానపద కళారూపం 'శారద కథల'కు బహుళ ప్రాచుర్యం కల్పించి, ఆ కళకే గొప్ప బలగంగా నిలిచిన మొగిలయ్య మరణం బడుగుల సంగీత సాహిత్య రంగానికి తీరని లోటు అని ముఖ్య మంత్రి పేర్కొన్నారు.



కేంద్రానికి చెందిన పస్తం మొగిలయ్య

వరంగల్ జిల్లా దుగ్గొండి మండల శారద తంబుర మీటుతూ, పక్కనే బుర్ర(డక్కీ) వాయిస్తూ వారి సతీమణి కొమురమ్మ పలు చోట్ల ఇచ్చిన అనేక ప్రదర్శనలు వెలకట్టలేనివని, తెలంగాణ ఆత్మను ఒడిసిపట్టిన "బలగం" సినిమా చివర్లో వచ్చే మొగిలయ్య పాటప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని గుర్తుచేశారు.


ఈ బాధాకర సమయంలో పస్తం మొగిలయ్య సతీమణి కొమురమ్మ తో పాటు వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఏఐ వినియోగానికి కూటమి సర్కారు ప్రాధాన్యం

● **గూగుల్‌వర్క్ షాపులో ఆర్టీజీఎస్ సీఈఓ దినేష్ కుమార్**

అమరావతి, మహానాడు: ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను పాలనా సౌలభ్యం కోసం విరివిగా వినియోగించుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్ అన్నారు. న్యూఢిల్లీలో గురువారం గూగుల్ కార్యాలయంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై జరిగిన వర్క్ షాపులో ఆయన పాల్గొన్నారు. ఇటీవలే రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీతో గూగుల్ సంస్థ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ప్రభుత్వ శాఖల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు వినియోగానికున్న అవకాశాలు, యూస్ కేసెస్, ప్రభుత్వ ప్రాధాన్యాలు, తదితర అంశాలపై గూగుల్ ఢిల్లీలో వర్క్ షాపు నిర్వహించింది.

ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సులో వస్తున్న మార్పులు, ప్రభుత్వ శాఖల్లో దాని ఉపయోగిత ఆవశ్యకత తదితర అంశాలపై గూగుల్ అధికారులతో ఆర్టీజీఎస్ సీఈఓ, ఆ సంస్థ అధికారుల బృందం చర్చించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర



ప్రభుత్వం పరిపాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును పెద్ద ఎత్తును వినియోగించుకుని, పాలన మరింత పారదర్శకంగా, ప్రజలకు మరింత చేరువయ్యేలా చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు.

ప్రభుత్వ సేవలన్నీ కూడా ప్రజలకు కేవలం ఒకే చోట అందేలా ఒక సింగిల్ సెర్చి బార్ సదుపాయం ప్రజలకు కల్పించాలని రాష్ట్ర ఐటీ, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ సంకల్పించారని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం సొంత చాట్ జీపీటీ ఏర్పాటు చేసుకోవడానికి, బ్లాక్ చైన్ టెక్నాలజీతో ప్రజలకు కావాల్సిన ధ్రువపత్రాలైన జనన, మరణ, కుల, ఆదాయ, నివాస, విద్యార్హతల సర్టిఫికెట్లను డిజిటల్ సేవలతో సులభంగా చేయాలనే దిశగా రాష్ట్ర ఐటీ శాఖ పనిచేస్తోందని, ఈ దిశగా కూడా గూగుల్ సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ సేవలు పొందడానికి ప్రజలు ఎలాంటి సంక్లిష్ట పరిస్థితులు ఎదుర్కొకుండా ప్రజలకు సరళతరంగా సేవలు అందేలా చేయడంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు సాంకేతిక ఎంతో దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తోందన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు వినియోగం ద్వారా పాలనలో విప్లవాత్మక ఫలితాలు రాబట్టాలన్నదే ప్రభుత్వ ఆశయమని ఆయన వివరించారు. గూగుల్ అధికారులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌తో కలిసి పనిచేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలు, ఆశయాల మేరకు ప్రభుత్వ శాఖల్లో ఏఐని విస్తృతంగా ఉపయోగించుకని ఉత్తమ ఫలితాలు రాబట్టే విధంగా తాము సాంకేతిక సహకారం అందిస్తామన్నారు.

# మీరు టిడిపిలో ఉన్నప్పుడు ధనయజ్ఞం.. ఈ రోజు జలయజ్ఞం అయిందా ?

- **సర్ ప్లస్ రాష్ట్రంగా రూ.1700 కోట్ల మిగులు బడ్జెట్‌తో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇచ్చాం.**
- **ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి 87 వేల కోట్లు చేయని అప్పును కూడా బిఆర్ఎస్ హయాంలో చేశామని అదనంగా చూపిస్తున్నారు.**
- **తెలంగాణ రాష్ట్రం లో 99, 385 కోట్లు మేము చేయని అప్పును బీఆర్ఎస్ ఖాతాలో వేసి మీ తెలివిని ప్రదర్శిస్తున్నారు.**
- **బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పు రూ. 4 లక్షల 17 వేల కోట్లు మాత్రమే.**
- **ముందు ఓఆర్ఆర్ టెండర్లను రద్దుచేసి ఆ తర్వాతే దానిపై విచారణ జరిపించండి.**
- **శాసనసభలో చర్చ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అప్పులపై వాస్తవాలను వివరించిన మాజీ మంత్రి హరీష్ రావు**

హైదరాబాద్: మా గొంతు నొక్కినా మేం నిజమే చెబుతాం. అర్ధరాత్రి నిద్రలో అడిగినా మేం నిజమే చెబుతాం. వివరాలకు వెళ్లే ముందు సభా సాక్షిగా ఆర్థిక మంత్రి భట్టి కి ఒక ఛాలెంజ్. భట్టి విక్రమార్క చెప్పిందే చెప్పి అబద్ధాలు చెప్పే ప్రయత్నం చేశారు. గత ప్రభుత్వం ఫామ్ మెకనైజేషన్ చేయలేదని, రైతులకు ఇన్సూరెన్స్ డబ్బులు కట్టలేదన్నారు, ఇవన్నీ పచ్చి అబద్ధాలు. మెస్ చార్జీలు పెంచలేదన్నారు, అది ఇంకా పెద్ద అబద్ధం.


ప్రభుత్వ ఆస్తులు అమ్మడం లేదు అని ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క అబద్ధం చెప్పారు. 26 జూన్ 2024 రంగారెడ్డి జిల్లాలో గచ్చిబౌలి సర్వే నెంబర్ 25లో ఉన్న 400 ఎకరాల భూమిని ఎకరా రూ.75 కోట్ల చొప్పున రూ. 30 వేల కోట్లకు ఈ రాష్ట్ర ప్రభుత్వం అమ్మింది. ఇదే భూమిపై టీజీఐఐసి వారు 20 వేల కోట్లు అప్పు తెచ్చేందుకు కాళ్లకు బలపం కట్టుకొని తిరుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేరుగా అమ్మకుండా టీజీఐఐసీ ద్వారా ఈ భూములను అమ్మే ప్రయత్నం చేస్తుందని భట్టి చెప్పకనే చెప్పారు.

టిఆర్ఎస్ ప్రభుత్వం దండు మల్కాపూర్‌లో టీఎస్ ఐఐసీకి ఒక్క రూపాయి తీసుకోకుండా 400 ఎకరాల భూమిని ఇచ్చింది.మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు 75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీకి ఇస్తున్నది? ఫామ్ మేకనైజేషన్, డ్రిప్పు, స్ప్రింక్లర్లకు మేం ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు, రైతులకు ఇన్సూరెన్స్ డబ్బులు కట్టలేదన్నారు. గురుకుల విద్యార్థుల మెస్ చార్జీలు ఒక్కసారి కూడా పెంచలేదు అని అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు చెప్పారు.

ఈ అసెంబ్లీ సాక్షిగా భట్టి విక్రమార్కకి నేను ఛాలెంజ్ విసురుతున్నాను. మేం ఇవ్వలేదని మీరు రుజువు చేస్తే ఇక్కడే స్పీకర్ ఫార్మాట్లో నేను నా రాజీనామా ఇచ్చి వెళ్ళిపోతాను. మీరు అబద్ధం చెప్పినట్టయితే, మీరు కూడా స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేయాలి. మెస్ చార్జీలు మేం పెంచింది నిజం, డ్రిప్పు, ఫామ్ మెకానైజేషన్ కు డబ్బులు ఇచ్చింది నిజం.

బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బీమాకు 2018 -19లో - రూ. 883 కోట్లు, 2019- 20లో రూ.950 కోట్లు, 2020-21లో- రూ.1456 కోట్లు, 2021-22లో - రూ.1166 కోట్లు,2022-23లో రూ.1139కోట్లు కట్టింది. ఆర్థికమంత్రి భట్టి కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన ఫైనాన్స్ వైట్ పేపర్లో బీఆర్ఎస్ హయాంలో 6,71,756 కోట్ల అప్పులు చేసిందని చెప్పారు. ఈ రోజు కూడా సభలో మీరు పెట్టిన రిపోర్టులో కూడా ఏడాది కాంగ్రెస్ పాలనలో రూ. 1,27, 208 కోట్లు కాంగ్రెస్ అప్పు చేసిందని చెప్పారు.

మీరు మొదటి ఆర్థిక సంవత్సరమే రూ. 1,27,208 కోట్లు అప్పు చేశారంటే.. ఐదేళ్లలో రూ. 6 లక్షల 38వేల కోట్ల అప్పు అవుతుంది. ఎఫ్ ఆర్ బీ ఎం లిమిట్ పెరిగితే ఐదేళ్లలో ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పు చేస్తామని మీరు పెట్టిన రిపోర్టు ఆధారంగానే ఒప్పుకున్నారు. 2014లో రెవెన్యూ మిగులు రూ. 369 కోట్లు ఉంటే, 2022 23లో



మిగులు రూ. 5994 కోట్లకు పెరిగింది. 2023 24 బడ్జెట్ ఆర్ఈలో రూ. 1704 కోట్ల మిగులు బడ్జెట్ అని ఇదే భట్టి ఆర్థికమంత్రిగా ఇదే సభలో చెప్పారు. అంటే సర్ ప్లస్ రాష్ట్రంగా రూ.1700 కోట్ల మిగులు బడ్జెట్ తో మా బీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పజెప్పాం.

2014లో రాష్ట్రం ఏర్పడినప్పుడు రూ. 68 వేల కోట్లు రాష్ట్ర బడ్జెట్. దశ దిశ లేని రాష్ట్రాన్ని దేశంలో అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి. రూ. 2 లక్షల 93 వేల కోట్ల బడ్జెట్ తో మీకు అప్పజెప్పాం. మేం అధికారంలోకి వచ్చిన నాడు 2014 ఈ రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయం రూ. 35 వేల 770 కోట్లు మాత్రమే. 2023లో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం రూ. 1,53,837 కోట్లు. అంటే రూ. 35 వేల కోట్ల నుండి మేం 1,50,000 కోట్లకు ఆదాయాన్ని పెంచి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు నడిపించాం. ఎక్స్పెండిచర్ 2014లో రూ. 62,000 కోట్లు ఉంటే, 2022-23 లో రూ.2 లక్షల 4 వేల 85 కోట్లకు పెంచాం. తలసరి ఆదాయం 2014లో రూ.1,24,000 ఉంటే, 2023లో రూ.3 లక్షల 56 వేల 564. 2014లో జి ఎస్ డి పి రూ.4 లక్షల 51 వేల కోట్లు ఉంటే. 2023 లో రూ.15 లక్షల 10 98 వేల కోట్లకు పెంచాము. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒకటి పాయింట్ 1.75 శాతం ఎఫ్ ఆర్ బి ఎం పరిధి పెంచి అప్పు ఇచ్చింది కాపిటల్ ఎక్స్ పెండిచర్ కోసం.

2020- 21లో రూ.17,568 కోట్ల అప్పు. 2021-22 కరోనాలో రూ. 10,724 కోట్ల అప్పు ఉదయ్ స్కీం బలవంతంగా కేంద్రం రుద్దితే రూ. 9000 కోట్ల అప్పు. రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన టాక్స్ డివల్యూషన్ను అప్పుగా తీసుకోమని కేంద్రం ఇచ్చినది రూ. 2,459 కోట్ల అప్పు. కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల వల్ల ఈ రాష్ట్ర ప్రభుత్వంపై 40 వేల కోట్ల రూపాయలు అదనంగా అప్పుల భారం పడింది.

భట్టి విక్రమార్క శ్వేత పత్రాల లెక్క ప్రకారం రూ.6 లక్షల 71 వేల కోట్లు అన్నారు. అది తప్పు. ఈ 6 లక్షల 71 వేల కోట్ల అప్పులో... తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ఉమ్మడి రాష్ట్రం నుండి తెలంగాణకు వారసత్వంగా వచ్చిన అప్పు రూ.72,658 కోట్లు. వివిధ సంస్థలకు గ్యారెంటీల రూపంలో ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన అప్పు రూ. 15,000 కోట్ల రూపాయలు కూడా తెలంగాణ ప్రభుత్వంపై పడింది. రూ.6,71,000 కోట్ల అప్పులో భట్టి గారి మేధస్సుతో 7 డిసెంబర్ 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే, రాష్ట్ర ప్రభుత్వ అప్పుని 2024 మార్చి వరకు కలిపి బీఆర్ఎస్ ఖాతాలో వేసి చెప్పడం మీకే చెల్లుతుంది. 2023 డిసెంబర్ నుండి 2024 మార్చి వరకు రూ.15,118 కోట్లు కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పును కూడా మా ఖాతాలోనే వేశారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి వారసత్వంగా వచ్చిన 72,000 కోట్లను కూడా మా ఖాతాలోనే కలిపారు. ఇలా రూ. 87 వేల కోట్లు చేయని అప్పును కూడా బిఆర్ఎస్ హయాంలో చేశామని అదనంగా చూపిస్తున్నారు. గోబెల్స్ ప్రచారం చేస్తున్న భట్టి గారికి అభినందనలు. 2014 కంటే ముందు గ్యారంటీల పేరు మీద వారసత్వంగా వచ్చిన అప్పు రూ. 11,609 కోట్లు, డిసెంబర్ 23 నుండి మార్చి 24 వరకు భట్టిగారు చేసిన అప్పు రూ.15,118 కోట్లు, వారసత్వంగా వచ్చిన అప్పు రూ.72 వేల కోట్లు ఇవన్నీ మాపైన వేసి అబద్ధపు ప్రచారం చేస్తున్నారు.

రూ.99, 385 కోట్లు మేము చేయని అప్పును బీఆర్ఎస్ ఖాతాలో వేసి మీ తెలివిని ప్రదర్శిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు అవాస్తవాలను పదే పదే చెప్పడం సరైనది కాదు. కాళేశ్వరం, మిషన్ భగీరథ తదితర ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వమే కట్టింది. ఎఫ్ఆర్బిఎం అప్పు రూ.3,89,673 కోట్లు. కార్పొరేషన్ అప్పులు రూ.1,27,208 కోట్లు గవర్నమెంట్ గ్యారెంటీ లోన్స్, కట్టవలసిన అవసరం లేనిది రూ. 95 వేల కోట్లు.

గవర్నమెంట్ గ్యారెంటీ ఇవ్వనిది, గవర్నమెంట్ కట్టవలసిన అవసరం లేనిది రూ.59,000 కోట్లు. గవర్నమెంట్ కట్టవలసిన అవసరం లేని అప్పు మొత్తం 1,54,876 కోట్లు. అంటే మొత్తంగా శ్వేత పత్రంలో మీరు చూపించిన రూ.6 లక్షల 71 వేల కోట్ల నుండి మేం తీసుకోని అప్పు రూ. 99,385 కోట్లు, ప్రభుత్వం కట్టవలసిన లేని అప్పు 1,54,876 కోట్లు తీసేస్తే, బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పు రూ. 4 లక్షల 17 వేల కోట్లు మాత్రమే.

ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1,27000 కోట్ల అప్పు చేసిందని నిజం ఒప్పుకున్నందుకు భట్టి విక్రమార్కకి ధన్యవాదాలు.

కేసీఆర్ హయాంలో ఈ రాష్ట్ర రైతాంగానికి మొత్తం రూ. 4 లక్షల 8 వేల 902 కోట్లు ఇచ్చాం. ఇందులో రైతు బంధుకు రూ.73,162 కోట్లు ఇచ్చాం. రైతు బీమా కింద రూ.5,465 కోట్లు ఇచ్చాం. రైతు రుణమాఫీ కోసం 28000 కోట్లు. రైతులకు ఉచిత విద్యుత్ సబ్సిడీ కోసం రూ. 65 వేల కోట్లు ఇచ్చాం. నీటిపారుదల ప్రాజెక్టుల కోసం రూ. 2,37, 000 కోట్లు ఖర్చు చేశాం.

ఇలా ఈ రాష్ట్ర రైతంగం కోసం 4,08,902 రూపాయలను ఖర్చు చేసింది కేసీఆర్ ప్రభుత్వం. దాని ఫలితమే ఇవాళ ఈ రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధి.

ఔటర్ రింగురోడ్డు పైన నేను విచారణ కోరుకున్నప్పటికీ, విచారణ చేస్తామని ముఖ్యమంత్రి లేచి చెప్పారు. విచారణకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదు, మీరు విచారణ చేసుకోండి. ముఖ్యమంత్రి ఎంత కన్వీనెంట్ గా మాట మారుస్తారనేది అసెంబ్లీ సాక్షిగా ఈరోజు రుజువైంది. భట్టి పదేపదే లేచి ఓఆర్ఆర్ అమ్ముకున్నారని పదేపదే అంటుంటే.. ఆ ఒప్పందాన్ని రద్దు చేయండి అని కోరాము. ముందు ఓఆర్ఆర్ టెండర్లను రద్దుచేసి ఆ తర్వాతే దానిపై విచారణ జరిపించండి.

ఇప్పుడు ఆర్.బి.ఐ. లెక్కలకు వస్తే...ఆర్.బి.ఐ. ఇచ్చిన రిపోర్టులో పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి విషయాలను వెల్లడించింది. తెలంగాణలో నిరుద్యోగిత 2013 - 14లో ప్రతి 1,000 కి 65 ఉంటే అది మేం దిగిపోయే నాటికి 35 వరకు తగ్గించాం. పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేట్ ప్రతి 1,000 కి 94 ఉంటే దాన్ని 73 వరకు తగ్గించాం.

సభలో వాస్తవాలు చెప్పే ప్రయత్నం చేస్తుంటే, మీరు దాన్ని డైవర్షన్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి టిడిపిలో ఉన్నప్పుడు, ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞాన్ని ధనయజ్ఞం అన్న మాటలు మీకు గుర్తు లేదా? మీరు తెలుగుదేశంలో ఉన్నప్పుడు ధనయజ్ఞం.. ఈ రోజు జల యజ్ఞం అయిందా? మీరు చేసేది నిజమైతే ఇదే శాసనసభలో చర్చ పెట్టి వాస్తవాలను చెప్పండి.



## 'కాళేశ్వరం' వ్యవహారం..

● **స్మితా సభర్వాల్‌ను ప్రశ్నించిన పీసీ ఘోష్ కమిషన్**

హైదరాబాద్, మహానాడు: కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణలో భాగంగా ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్‌ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రశ్నించింది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజ్‌ల నిర్మాణ అనుమతులపై ప్రశ్నలు అడిగింది. క్యాబినెట్ అనుమతి లేకుండానే జీవోలు వచ్చాయా అని ప్రశ్నించింది. కమిషన్ ప్రశ్నలకు స్మితా సభర్వాల్ తెలియదని సమాధానమిచ్చారు.

## గంజాయి చాక్లెట్ల గుట్టు రట్టు!

● **13 కిలోలు స్వాధీనం**

● **నిందితుడు బిహార్ వాసి**

● **సైబరాబాద్ ఎస్‌వోటీ బాలానగర్ టీం వెల్లడి**

హైదరాబాద్, మహానాడు: గంజాయి చాక్లెట్ల గుట్టు రట్టయింది. ఎస్‌వోటీ బాలానగర్ టీం, జగత్ గిరిగుట్ట పోలీసులు సంయుక్తంగా జగద్గిరిగుట్ట రింగ్ బస్తీలో కిరాణా



దుకాణంపై దాడి చేశారు. దుకాణం యజమాని బిహార్ కు చెందిన సునీల్ కుమార్ ఝా ను అదుపులోకి తీసుకుని 61 ప్యాకెట్ల లో ఉన్న 2400 (13 కిలోలు) గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు 20 ఏళ్ళ కిందట కూలీ పనుల కోసం బిహార్ నుండి వలస వచ్చాడు. గంజాయి చాక్లెట్ల ను బిహార్ నుండి తెస్తున్నట్టు తెలుస్తోంది. కొన్నేళ్ల క్రితం కిరాణా షాప్‌ని ప్రారంభించాడు. ఒక్కోచాక్లెట్ రూ.40 లకు వలస కార్మికులకు అమ్ముతున్నాడు. స్వాధీనం చేసుకున్న సరుకు విలువ సుమారు రూ.97,600. జగత్‌గిరిగుట్ట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్‌పై పురందేశ్వరి మండిపాటు!

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ కపటత్వం బహిర్గతమైంది... ఎన్నికలలో రెండుసార్లు బాబా సాహెబ్ అంబేద్కర్ ఓటమిని నిర్ధారించిన పార్టీ, ఆయనను పార్లమెంటులోకి రానివ్వని పార్టీ.. అంబేద్కర్ జీకి ఈ రోజు గౌరవించకపోవడం ప్రజాస్వామ్య హత్యగా భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ డి.పురందేశ్వరి అభివర్ణించారు. బాబా సాహెబ్ జీకి భారతరత్న ప్రదానం చేసింది బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమే. ఆయన జీవితానికి సంబంధించిన అయిదు ప్రదేశాలను పంచతీర్థాలుగా అభివృద్ధి చేసింది బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వమే. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ఏకీకృత కోడ్ బిల్లును తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది. అందువల్ల, బాబా సాహెబ్ అంబేద్కర్ కు ఎప్పటికీ తగిన, నిజమైన గౌరవాన్ని ఇచ్చేది బీజేపీయేనని ఆమె పేర్కొన్నారు.

## ఉచ్చులో పడి చిరుతపులి మృతి!

గన్నవరం, మహానాడు: గన్నవరం మండలం మెట్లపల్లి గ్రామ సమీపంలో చిరుత వలలో పడింది. మెట్లపల్లి గ్రామానికి చెందిన రైతు పందుల కోసం ఉచ్చు ఏర్పాటు చేశారు. పందుల నుంచి తన పంట పొలాన్ని రక్షించేందుకు ఈ ఏర్పాటు చేశారు. అయితే, ఆ ఉచ్చులో చిరుత పులి పడివుంది. ఆ రైతు ఉదయాన్నే పొలానికి వెళ్లి చూడగా ఉచ్చులో చిక్కుకుని పులి మృతి చెందివుంది.



6

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 20, డిసెంబర్ 2024







## అభివృద్ధిలో కుప్పం నియోజకవర్గం

# దేశానికే ఆదర్శం

- కుప్పం ఏరియా ఆస్పత్రిలో త్వరలో బ్లడ్ బ్యాంక్
- ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున మహిళలకు ఆర్థిక చేయూత అందిస్తాము
- కుప్పంలో పేద విద్యార్థులకు కోచింగ్
- కుప్పం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో అదనపు తరగతులను ప్రారంభించిన నారా భువనేశ్వరి

**కుప్పం, మహానాడు:**

కుప్పం మహిళలకు జీవనోపాధి కల్పించి ఆర్థికంగా బలోపేతమే చేయడమే లక్ష్యంగా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్‌ను ప్రారంభించామని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చెప్పారు. కుప్పం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో అదనపు కోర్సులను భువనేశ్వరి ప్రారంభించారు. మహిళలు తయారు చేసిన జూట్‌బ్యాగులు, పలు ఉత్పత్తులను పరిశీలించారు. స్కిల్ సెంటర్లో ఉన్న పరికరాలు, వాటి పనితీరు, ఉత్పత్తుల మార్కెటింగ్, తయారీ ఖర్చు, ఆదాయం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ .. ఇప్పటి వరకు కుప్పం స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో 165 మంది శిక్షణ తీసుకున్నారు. ఎంత మంది మహిళలు వచ్చినా వారికి శిక్షణ ఇప్పించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఈ శిక్షణా కేంద్రంలో శిక్షణ తీసుకున్న వారికి ఎన్టీఆర్ ట్రస్టు నుండి ఉచితంగా కుట్టు మిషన్ అందిస్తున్నామని తెలిపారు.

మహిళలు కుట్టిన వస్త్రాలు, ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. జ్యూట్ బ్యాగులు, గాజుల తయారీలోనూ శిక్షణ, ఉచితంగా డీఎస్సీ కోచింగ్‌తో పాటు మెటీరియల్స్ కూడా ఇస్తున్నామని భువనేశ్వరి తెలిపారు. ప్రస్తుతం ఈ డీఎస్సీ శిక్షణా కేంద్రంలో 150 మంది శిక్షణ పొందుతున్నారు. కుప్పం ఏరియా ఆస్పత్రిలో త్వరలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు కానుంది. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఇప్పటికే హైదరాబాద్ లో సివిల్స్ కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నాం. ఆసక్తి ఉన్నవారు ఎవరైనా అక్కడికి వచ్చి ఉచితంగా కోచింగ్ తీసుకోవచ్చు. కుప్పంలో పేద విద్యార్థులకు కోచింగ్ ఇచ్చేందుకు ఢిల్లీకి చెందిన క్రాక్ అకాడమీ ముందుకు వచ్చింది. త్వరలో అది కుప్పంలో ప్రారంభమవుతుంది. కుప్పం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు.

### స్థానిక సమస్యలపై మహిళలను ఆరా తీసిన ఎమ్మెల్యే

అక్కడకు చేరుకున్న మహిళలతో ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడి స్థానిక సమస్యలపై ఆరా తీశారు. విద్యుత్ తీగలు, డ్రైనేజీ వంటి సమస్యలను దృష్టికి తీసుకురావడంతో అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మెర్ల గోపాలస్వామి, ఈదాల సత్తిబాబు, వంటిపల్లి సతీష్, గానుగుల చిన్న, సూరపారెడ్డి సత్య, అయినవిల్లి సత్తిబాబు, ఆకుల సత్యనారాయణ, దొంగ భాస్కరరావు, బోడపాటి మారుతి, సలాది జయప్రకాశ్, లంక వరప్రసాద్, భావిశెట్టి తాతాజీ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.























# అద్దంకి అభివృద్ధికి సహకరించండి

● మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**అమరావతి, మహానాడు:** సీఆర్డీఏ కార్యాలయంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణతో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గురువారం సమావేశమయ్యారు. అద్దంకి పురపాలక సంఘం అభివృద్ధిపై మంత్రి నారాయణతో చర్చించారు. అద్దంకి మిని బైపాస్ కు నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. సీసీ రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగు పరిచేందుకు నిధులు కేటాయించి, అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్.ఎస్.పీ కెనాల్ కు ఇరువైపులా మిని బైపాస్ నిర్మించేందుకు నిధులు కేటాయించాలని పురపాలక మంత్రి నారాయణని కోరినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలి



పారు. దీనితో పాటు అద్దంకి పట్టణంలో వీధి దీపాలకు, సీసీ రోడ్ల నిర్మాణానికి, ఇతర బ్యూటిఫికేషన్ పనుల కోసం సరిపడా నిధులను కేటాయించాలని కోరినట్లు పేర్కొన్నారు.

# నిలిచిన ప్రాజెక్టులకు పరుగులు

(మొదటిపేజీ తరువాయి..)

- మరి మన రాష్ట్ర ప్రభుత్వం రూ.26 వేల కోట్లుకు మాత్రమే ప్రతిపాదనలు పంపిస్తే, రూ.26,824 కోట్లను కేంద్రం కేటాయించగా, అందులో కూడా రూ.4,000 కోట్లను మాత్రమే మన ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగింది.
- ఇప్పటి వరకూ కూడా పనులు ప్రారంభించని 25 శాతం కంటే తక్కువైన పనులు రూ.11,400.80 కోట్ల విలువైన 44,195 పనుల ఉన్నాయి
- వాటి టెండర్లను రద్దు చేసి మళ్లీ నూతనంగా టెండర్లను పిలుచేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.
- అదే విధంగా 33,717 ప్రాజక్టులు వివిధ దశల్లో ఉన్నాయి, వాటన్నింటినీ నిర్థిష్ట సమయంలో మంజూరు చేయడానికి అనుమతి మంజూరు చేయడం జరిగింది.
- వీటిలో ముఖ్యంగా మూడు ప్రాజెక్టులు పులివెందుల, ద్రోణాచలం మరియు ఉద్దానం లో తీవ్ర నీటి ఎద్దడి ఉన్న నేపథ్యంలో ఈ మూడు ప్రాజెక్టులను కొనసాగించి, పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగింది.
- అస్తవ్యస్తంగా ప్లాన్ చేయబడ్డ జలజీవన్ పనులను అన్నింటినీ కూడా పున: సమీక్షించి అక్కడి ప్రజల అవసరాల కోసం, సస్టైనబుల్ నీటి వనరుల ఆధారంగా ఈ ప్రాజక్టులను అన్నింటినీ రీ-డిజైన్ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.
- గత ప్రభుత్వం ఎంతో బాధ్యత రహితంగా సస్టైనబుల్ నీటి వనరుల ఆధారంగా ఈ ప్రాజక్టులను డిజైన్ చేయకుండా బోర్లు ద్వారా ఈ ప్రాజక్టులను రూపొందించేందుకు చర్యలు చేపట్టడం జరిగింది.
- ఇది గత ప్రభుత్వం యొక్క బాధ్యతారాహిత్యానికి ఇది నిదర్శనం

### 2.పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ

- గత ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసింది.
- అయితే ఈ కూటమి ప్రభుత్వం తెలుగు వారు అంతా గర్వపడే విధంగా రాష్ట్ర రాజధాని అయిన అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి పర్చాలనే నిర్ణయాన్ని తీసుకుంది.
- అందులో బాగంగా ఇప్పటికే ప్రపంచ బ్యాంకు, ఎడిబి ఋణాలు మంజూరు చేయడం జరిగింది.
- హడ్కో నుండి రూ.11,000 కోట్లు మరియు జర్మనీ ఫైనాన్సు కంపెనీ అయిన కేఎఫ్‌డబ్ల్యూ నుండి రూ. 5,000 కోట్లు (మొత్తం రూ. 16,000 కోట్లు) మరియు అమరావతి రాజధాని నగర అభివృద్ధికి కావలసిన ఇతర నిధులను సమీకరించడానికి కమిషనర్, ఏపీసీఆర్డీఏ అనుమతివ్వాలని చేసిన ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
- ఈ నిధులతో ఐఏఎస్, గజిటెడ్, క్లాస్ ఫోర్ క్వాటర్ల నిర్మాణానికి మరియు వరద మిటిగేషన్ పనులకు, రహదారులు, మౌలిక వసతుల కల్పనకై 45 ఇంజనీరింగ్ పనులను రూ.33137.98 కోట్లతో చేపట్టడానకి ప్రభుత్వం సిఆర్డిఏకు అనుమతి మంజూరు చేయడం జరిగింది.
- ఏపీ రియల్ ఎస్టేట్ అపిలేట్ ట్రిబ్యునల్‌కు 14 పోస్టుల మంజూరుకు చేసిన ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

### 3.రెవిన్యూ శాఖ

- గ్రామకంఠం భూముల సర్వే మరియు రికార్డింగ్ కోసం గత ప్రభుత్వం 6,688 గ్రామాల్లో రీ-సర్వే చేయిస్తే, దాదాపు 1.95 లక్షల గ్రీవెన్సులు ప్రభుత్వానికి అందాయి.
- అందులో 48,899 జాయింట్ ల్యాండ్ పార్సిల్ మ్యాపింగ్ స్లిట్టింగ్ కోసం అంటే సబ్ డివిజన్ చేసేందుకు అర్జీలు వచ్చాయి. వాటిని నిర్థిష్ట సమయంలో సబ్ డివిజన్ చేసేందుకు మరియు రూ.550/-ల ఫీజును కూడా చెల్లించకుండా చేసేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

### 4. రెవిన్యూ శాఖ

- చిత్తూరు జిల్లా శాంతిపురం (మండలం) తమ్మిగానిపల్లె (గ్రామం)లో ఎల్‌పిఎం నెం. 436 కింద నూతన కృషి విజ్ఞాన కేంద్రాన్ని స్థాపించడానికి 50.21 ఎకరాల ప్రభుత్వ భూమిని రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయానికి జీవో.ఎంఎస్. నెం.571, తేదీ: 14.09.2012 ప్రకారం సాధారణ షరతులకు లోబడి, ఉచితంగా బదిలీ చేసే ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

### 5. రెవిన్యూ శాఖ

- కర్నూలు జిల్లా రూరల్ మండలం బి.తాండ్రపాడు గ్రామం లోని ఎల్పీఎం నెం.465 క్రింద ఉన్న 5 ఎకరాల భూమిని జీవో ఎంస్ నెం.571, రెవెన్యూ (అసైన్డ్ .1) అనుసరించి మరియు బీఎస్వో 24 నిబంధనలను అనుసరించి మార్కెట్ ధర ఎకరానికి రూ.61,23,516 /- ల చెల్లింపుపై ఎంప్లాయిా స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ) కు బదలాయించేందుకు చేసిన ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.




### 6.రెవిన్యూ శాఖ

- విజయనగరం, ఏ.ఎస్.ఆర్, కాకినాడ, ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పలనాడు, ఎన్.టి.ఆర్. జిల్లాల్లో తే.30.08.2024 దీకి తదుపరి వరద ముంపుకు గురైన ప్రాంతాల రైతులకు ఋణాలు రీ-షెడ్యూలు చేస్తూ రూ.50 వేల లోపు మంజూరు చేయబడిన ఋణాలపై ఇండియన్ స్టాంప్ చట్టం, 1899 సెక్షన్ 9(1)(a) ప్రకారం స్టాంప్ డ్యూటీ చెల్లింపు మరియు



రిజిస్ట్రేషన్ చట్టం, 1908 లోని సెక్షన్ 78 కింద యూజర్ చార్జీల మినహాయించడానికి మరియు ఋణాల రీ-షెడ్యూలుకు మరియు కొత్త రుణాల మంజూరు ఇప్పటికే ప్రభుత్వంచే జారిచేయబడిన ఉత్తరువులు G.O.Ms.No. 235, రెవెన్యూ (Regn.II) డిపార్ట్‌మెంట్, Dt: 22.10.2024ని ర్యాటిఫై చేస్తూ మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ ఉత్తర్వులు తే.31-3-2025 దీ వరకు అమల్లో ఉండే విధంగా చేసిన ప్రతి పాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

### 7. అగ్రికల్చర్ & మార్కెటింగ్

- రాష్ట్రంలో 2024-25 ఏడాదిలో కొనసాగుతున్న వరి సేకరణ కార్యకలాపాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ (ఏపీ మార్క్ ఫెడ్)కి రూ. 1000 కోట్ల అదనపు రుణాన్ని (ఇప్పటికే పొందబడిన రూ. 5000 వేల కోట్ల రుణానికి అదనంగా) జాతీయ సహకార అభివృద్ధి సంస్థ నుండి పొందేందుకు గాను ప్రభుత్వ హామీని పొడిగించడంతో పాటు నేషనల్ కోఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఎన్సీడీసీ) నుండి రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎస్సీ ఎస్సీఎల్)కు బదిలీ చేసేందుకు చేసిన ప్రతిపాదనలను మంత్రిమండలి ఆమోదం తెలిపింది.
- ధాన్యం కొనుగోలు చేసిన ఆరు, ఏడు గంటల్లోనే సొమ్ము చెల్లింపు చేయడం జరిగింది.
- ఇన్‌స్టాంట్ పేమెంట్ చేసే అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి అదేశించడం జరిగింది.

### 8. అగ్రికల్చర్ & మార్కెటింగ్

- రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి బదలాయించబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మార్కెటింగ్ జి.వి. రమేశ్ కుమార్ ను తిరిగి ఏపీ రాష్ట్రంలో వారి రిటైర్మెంట్ తేదీ 30.06.2026 వరకు కొనసాగే విధంగా సూపర్ న్యూమరరీ పోస్టు క్రియేట్ చేసేందుకు చేసిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

### 9.జల వనరుల శాఖ

- ప్యాకేజీ నెం.3, ప్యాకేజీ నెం.5 & 5ఏ కింద పోలవరం నీటిపారుదల ప్రాజెక్ట్ ఎడమ ప్రధాన కాలువ యొక్క ప్యాకేజీ 6ఏ ఎసెన్షియల్ బ్యాలెన్స్ పనుల నిమిత్తం పిలిచిన టెండర్ల చర్యకు ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.
- జ్యుడీషియల్ ప్రివ్యూ న్యాయమూర్తి పదవి ఖాళీగా ఉన్నందున ఎలాంటి ప్రివ్యూ లేకుండానే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసేందుకు చేసిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

### 10.జల వనరులు

- హంద్రీనీవా సుజల స్రవంతి ఫేజ్ 2 కింద పుంగనూరు బ్రాంచ్ కెనాల్‌కు 75.075/74 కిలోమీటర్ల నుండి 189.800 కిలోమీటర్ల వరకు సీసీ లైనింగ్ పనులు చేపట్టడం వలన ఆ కెనాల్ సామర్థ్యం 145 క్యూసెక్కుల నుండి 282 క్యూసెక్కులకు ప్రవాహ సామర్థ్యం పెరగనుంది. ఈ కారణంగా అన్నమయ్య, చిత్తూరు జిల్లాలు లబ్ధి పొందనున్నాయి. ఈ సీసీ లైనింగ్ పనులకు ప్రతిపాదించిన 480.22 కోట్ల నిధుల వినియోగాన్ని అందుబాటులో ఉన్న రూ.1929 కోట్ల సేవింగ్స్ నిధుల నుండి ఖర్చు చేసేందుకు పరిపాలన ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.
- జూన్, జూలై కల్లా ఈ పనులను పూర్తి చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది.

### 11. విద్యుత్ శాఖ

- క్లీన్ ఎనర్జీ ప్రాజెక్ట్‌ల అభివృద్ధి కోసం రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎన్ఆర్ఈడీసీఏపీ) ద్వారా ఎన్టీపీసీతో జాయింట్ వెంచర్ ఏర్పాటుకు సంబంధించి తే.19.11.2024న రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆర్డర్‌ల ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.
- రాష్ట్రంలో రూ.1.87 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఎన్టీపీసీ సిదమైంది..
- ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామి చేసే క్రమంలో ఇదో కీలక అడుగు..
- ఈ మేరకు సీఎం చంద్రబాబు మంత్రులు లోకేశ్, గొట్టిపాటి సమక్షంలో ఒప్పందం కూడా జరిగింది.
- దీంతో రాష్ట్రానికి రూ.20,620 కోట్ల ఆదాయం రానుంది.
- 1 లక్షా 6 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.
- సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి పునరుత్పాదక విద్యుత్ రంగ ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి రాష్ట్రప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది..
- ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా వచ్చే ఐదేళ్లలో 78.50 గిగావాట్ల సౌరశక్తి, 35 గిగావాట్ల పవన శక్తి, 22 గిగావాట్ల పంప్డ్ స్టోరేజీ, 1.50 ఎంఎంటీపీఏ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని ముందడుగులు వేస్తోంది.

### 12. పాఠశాల విద్య శాఖ

- 2014-19 మద్య కాలంలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మద్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరిగింది.
- అయితే గత ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేయడం జరిగింది.
- ఇంటర్మీడియట్ కాలేజీల్లో గత ప్రభుత్వం రద్దు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని మళ్లీ ప్రారంభించాలని నిర్ణయించింది.
- 2024-25 & 2025-26 ఆర్థిక సంవత్సరాలకు గాను మొదటి ఏడాది రూ.27.39 కోట్లు, రెండో ఏడాదికి రూ.85.84 కోట్ల బడ్జెట్ అంచనాలతో 2024 డిసెంబర్ నుండి 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమం అమలు చేసేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది.
- రాష్ట్రంలో 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీలున్నాయి.
- వీటిలో 300 కాలేజీలు ఉన్నత పాఠశాలల ప్రాంగణాలతో కలిసి ఉన్నాయి.
- ఆ పాఠశాలల్లోని వంటచేసే వారి ద్వారానే విద్యార్థులకు భోజనం అందిస్తారు.
- మిగిలిన 175 కాలేజీలకు సమీపంలోని పాఠశాలల నుంచి పంపిస్తారు.
- ఈ పథకం పునరుద్ధరణతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని 1.41 లక్షల మంది విద్యార్థులకు మేలు జరగనుంది.
- ఈ పథకం పునరుద్ధరణ వలన విద్యార్థులకు బలవర్థక ఆహారం అందించడంతో పాటు కాలేజీల్లో విద్యార్థుల చేరిక మరియు హాజరు శాతం పెరుగుతాయని, అల్పాదాయ వర్గాలపైన ఆర్థిక భారం తగ్గుతుందనే సదుద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

### 13.పాఠశాల విద్య శాఖ

- ప్రభుత్వ జూనియర్ కాలేజీల మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో పాటు రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, ఏపీ మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ విద్యా సంస్థలు మరియు హై స్కూల్ ప్లస్ విద్యా సంస్థలకు రూ.32.45 కోట్ల అంచనా వ్యయంతో 2025-26 విద్యా సంవత్సరం నుండి “సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర” కింద పాఠ్య పుస్తకాలు, వృత్తిపరమైన పాఠ్య పుస్తకాలు, పోటీ పరీక్షల మెటీరియల్, రికార్డ్ బుక్స్, నోట్‌బుక్‌లు కొనుగోలు చేసి సరఫరా చేసే ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.
- ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ప్రస్తుతం ఇంటర్ విద్యకే పరిమితం కాగా ప్రైవేటు జూనియర్ కాలేజీలు జేఈఈ, నీట్ అంటూ అదనపు కోచింగ్ ఇస్తున్నాయి.
- వాటిపై విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా ఆసక్తిగా ఉన్నారు.
- దీనిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఇకపై ప్రభుత్వ కాలేజీల్లోనూ అదే విధానం అమలు చేయాలని నిర్ణయించింది.
- ఈనేపథ్యంలో కార్పొరేట్ కాలేజీల సలహాలు తీసుకుని స్టడీ మెటీరియల్లు తయారుచేసింది.
- వాటిని విద్యార్థులకు అందించే కిట్ తో పాటు వచ్చే ఏడాది నుంచి అందిస్తారు.
- గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ సబ్జెక్టులున్న విద్యార్థులకు మెటీరియల్ ఇస్తారు.
- ప్రైవేటు కాలేజీల తరహాలో పోటీ పరీక్షలకు రోజూ తరగతులు నిర్వహించనున్నారు.
- రోజూ ఇంటర్ సబ్జెక్టులు బోధిస్తూనే అదనంగా జేఈఈ, నీట్ అంశాలను కూడా బోధిస్తారు.
- హోలిస్టిక్ విద్యా విదానాన్ని ప్రభుత్వం కళాశాలల్లో ప్రవేశ పెట్టాలనే ఉద్దేశంతో వచ్చే ఏడాది నుంచి సవరించిన కరిక్యులమ్ అమల్లోకి వచ్చాక పోటీ పరీక్షల మెటీరియల్స్ బోధించేందుకు ప్రత్యేక సమయం కేటాయిస్తారు.
- ప్రభుత్వ సలహాదారులు శ్రీ చాగంటి కోటేశ్వరరావుచే మోరల్ ఎడ్యుకేషన్ పై ప్రవచనాలను విద్యార్థులకు ఇప్పించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంది.

### 14.రెవిన్యూ శాఖ

- జీవో.ఎంఎస్.నెం.646, రెవెన్యూ (సర్వీసెస్.II) తేదీ:23.9.2022 ప్రకారం రెండేళ్ల పాటు సృష్టించబడిన 679 సూపర్ న్యూమరీ డిప్యూటీ తహశీల్దార్ (రీ-సర్వే) పోస్టులను మరో రెండు సంవత్సరాల పాటు అనగా 23.09.



2024 నుండి 22.09.2026 వరకు కొనసాగించేందుకు మరియు సదరు జీవోలో పేర్కొన్న షరతులతో, రీసర్వే పూర్తి చేయడంతో పాటు ఏపీ రీసర్వే ప్రాజెక్ట్ కింద మిగిలిన 10,128 గ్రామాల్లో రీసర్వే చేయాలని చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

### 15.రెవిన్యూ శాఖ

- ఎయిమ్స్ తరహా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కమ్ టీచింగ్ ఇనిస్టిట్యూషన్ ఏర్పాటు కోసం గుంటూరు జిల్లా తాడేపల్లి మండలంలో ఇప్పటికే నెలకొల్పబడిన ఎయిమ్స్ ఇనిస్టిట్యూట్ వాస్తవంగా 183.11 ఎకరాలకు బదులుగా 177.07 ఎకరాలు మాత్రమే అనుభవంలోకి వచ్చినట్లు సంబంధిత రెవెన్యూ అధికారులు గుర్తించారు.
- ఈ నేపథ్యంలో ఎయిమ్స్ తరహా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కమ్ టీచింగ్ ఇనిస్టిట్యూషన్ ఏర్పాటు కోసం గుంటూరు జిల్లా తాడేపల్లి మండలంలోని సర్వే నెం.372 మరియు మంగళగిరి మండలం సర్వే నెం.232-5& 6, 403 లలో 183.11 ఎకరాల భూమిని జీవో. ఎంఎస్.నెం 429 రెవెన్యూ (Assn.IV) డిపార్టుమెంట్, తేదీ.12.11.2015 ద్వారా హెల్త్ మెడికల్ & ఫ్యామిలీ వెల్ఫేర్‌కు కేటాయించబడిన ప్రభుత్వ భూమి విస్తీర్ణాన్ని సవరిస్తూ 183.11 ఎకరాల నుండి 177.07 ఎకరాలకు తగ్గిస్తూ మరియు సబ్ డివిజన్ నంబర్‌లను కూడా కలుపుకుని ఎరాటా జారీ చేసేందుకు చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 20, డిసెంబర్ 2024



## బీసీ హాస్టళ్ల పనితీరు మెరుగుకు...
# ఇన్ స్పెక్షన్ యాప్!

- హాస్టళ్లలో ఖాళీగా ఉన్నపోస్టుల భర్తీకి చర్యలు
- వసతి గృహాలను తరుచూ తనిఖీ
- టెన్త్ పరీక్షల్లో వందశాతం ఫలితాలు రావాల్సిందే
- రాత్రిళ్లు హాస్టళ్ల చుట్టు పక్కల పోలీసు పెట్రోలింగ్
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సాయంతో హాస్టళ్లలో మరుగుదొడ్ల నిర్మాణం
- హాస్టళ్ల నిర్వహణ - విద్యార్థుల భద్రతపై వీడియో కాన్ఫరెన్స్‌లో డీబీసీడబ్ల్యూవోలకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఆదేశం

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో బీసీ హాస్టళ్ల పనితీరు మెరుగుపర్చడానికి ఇన్ స్పెక్షన్ యాప్ రూపొందిస్తున్నట్టు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. హాస్టళ్ల ఖాళీగా ఉన్నపోస్టులను త్వరలో భర్తీ చేయనున్నట్టు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై హెల్త్ డైరీ నిర్వహించాలని ఆదేశించారు. వెలగపూడిలో రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో హాస్టళ్ల నిర్వహణ-విద్యార్థుల భద్రతపై అనే అంశంపై డీబీసీడబ్ల్యూవోలు, హెచ్ డబ్ల్యూవోలతో మంత్రి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముందుగా బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ, వెనుక బడిన తరగతుల హాస్టళ్ల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, డీబీసీ డబ్ల్యూవోలు తరుచూ హాస్టళ్లను తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు హాస్టళ్ల పరిశీలనతో హెచ్ డబ్ల్యూవోలు, ఇతర సిబ్బంది అప్రమత్తంగా ఉంటారన్నారు. దీనివల్ల అటు హాస్టళ్ల నిర్వహణ మెరుగుపడుతుందన్నారు. డీబీసీడబ్ల్యూవోల తనిఖీలపై రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇన్ స్పెక్షన్ యాప్ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ యాప్‌లో డీబీసీడబ్ల్యూవోలు చేసిన తనిఖీల వివరాలను అప్‌లోడ్ చేయాలన్నారు. తాను కూడా గడిచిన ఆరు నెలల కాలంలో 70 హాస్టళ్ల వరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్టు తెలిపారు.

హాస్టళ్ల తరుచూ ఉన్నతాధికారులు సందర్శించడం వల్ల సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేస్తుంటారని వెల్లడించారు. హాస్టళ్ళ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఇందుకోసం పంచాయతీ, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని మంత్రి తెలిపారు. అవసరమైతే మున్సిపల్, పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది సేవల అందించేలా కలెక్టర్ల నుంచి ఉత్తర్వులు జారీ చేయిస్తామన్నారు. ముఖ్యంగా స్టాక్ రిజిస్టర్లు పారదర్శకంగా నిర్వహించాలని మంత్రి స్పష్టంచేశారు.

### స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సాయంతో మరుగుదొడ్ల నిర్మాణం

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సాయంతో హాస్టళ్లలో మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టనున్నట్టు మంత్రి సవిత వెల్లడించారు. ఇందుకోసం ఆయా హాస్టళ్లలో స్థలంతో పాటు నీటి సదుపాయం కలిగి ఉండాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి ఆయా హెచ్‌డబ్ల్యూవోలు జిల్లా ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లాలన్నారు. హాస్టళ్లలో ప్రస్తుతమున్న మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. పరిశుభ్రం లేకుండా విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశముందని మంత్రి హెచ్చరించారు. వంట గదులను కూడా పరిశుభ్రంగా ఉంచాలని, తడి లేకుండా చూసుకోవాలని తెలిపారు. శీతాకాలం దృష్టిలో పెట్టుకుని వేడి ఆహారంతో పాటు గోరువెచ్చటి మంచినీరు మాత్రమే అందించాలని మంత్రి ఆదేశించారు.

### హాస్టళ్ల చుట్టు పక్కల పోలీసు పెట్రోలింగ్

విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని మంత్రి సవిత ఆదేశించారు. ప్రతి నెలా రెండు పర్యాయాలు స్థానిక పీహెచ్సీ సిబ్బంది చేత విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా సెలవులకు ఇంటికెళ్లి తిరిగి వచ్చే విద్యార్థుల ఆరోగ్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. రాత్రి సమయాల్లో పోలీసులతో హాస్టళ్ల చుట్టు పక్కల పెట్రోలింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరగడంతో పాటు పోలీసు భద్రతలో ఉన్నామన్న భావన కలుగుతుందన్నారు. అదే సమయంలో హాస్టళ్ల చుట్టూ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చునన్నారు.

### వంద శాతం ఫలితాలు సాధించాల్సిందే...

విద్యా ప్రగతి ఆధారంగా టెన్త్ విద్యార్థులను ఏ, బీ, సీ గ్రేడ్ లుగా విభజించినట్లు పలువురు హెచ్ డబ్ల్యూబోలు మంత్రి సవితకి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మరో మూడు నెలల్లో జరిగే టెన్త్ పరీక్షల్లో బీసీ హాస్టళ్ల విద్యార్థులు వంద శాతం ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా సీ గ్రేడ్ లో ఉన్న విద్యార్థులపై దృష్టి సారించి, ఏయే సబ్జెక్టుల్లో వెనుకబడిన ఉన్నారో గుర్తించి వారికి స్టడీ మెటీరియల్ ఇవ్వడంతో పాటు ట్యూటర్లతో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని మంత్రి సవిత ఆదేశించారు.

### దాతల సాయం తీసుకోండి

బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని, అదే సమయంలో ఎంపీ ల్యాడ్స్, సీఎస్ఆర్ నిధులతో పాటు దాతల సాయం కూడా తీసుకోవాలని మంత్రి సవిత సూచించారు. తమ జిల్లాల పరిధిలో ఉన్న హాస్టళ్ల అభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ నిధుల కోసం ఎంపీలను కలిసి వినతిపత్రాలు అందించాలని డీబీడబ్ల్యూఎస్ వోలను సూచించారు. ఇప్పటికే పలువురు ఎంపీలను తాను లేఖలు రాసినట్లు తెలిపారు. సీఎస్ఆర్ ఫండ్స్ కోసం కలెక్టర్లను కలిసి జిల్లాలో ఉన్న పరిశ్రమల నుంచి నిధులు సేకరించాలన్నారు. వాటితో పాటు స్థానికంగా ఉన్న దాతలను కూడా సంప్రదించి, విరాళాలు సేకరించాలన్నారు. వారిచ్చే నిధులతో కొనుగోలు చేసిన హీటర్స్, వాటర్ ప్లాంట్లపై వారి పేర్లు రాయాలని సూచించారు.

### డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన

డ్రగ్స్ వల్లే కలిగే అనర్థాలపై హాస్టళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సవిత తెలిపారు. సీఐ, ఎస్ఐ వంటి అధికారులను పిలిచి డ్రగ్స్ వినియోగిస్తే చట్టపరంగా తీసుకునే చర్యలు, ఆరోగ్య సమస్యలపై వైద్యులతో వివరించా లని మంత్రి వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో బీసీ సంక్షేమ శాఖ అదనపు సహాయ సంచాలకులు చంద్రశేఖర్ రాజు, జేడీ శ్రీధర్ రెడ్డితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాబోయే తరానికి దిక్సూచి క్రీడా యాప్!

- క్రీడలకు ఆధునిక సాంకేతిక హంగులు
- దేశంలో డిజిటల్ సర్టిఫికెట్స్ అందించే తొలి రాష్ట్రం ఏపీ
- రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**అమరావతి, మహానాడు:** క్రీడాకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు అందించే దిశగా రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు చేపడుతున్నామని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. విజయవాడ లెమన్ ట్రీ హోటల్ లో గురువారం క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్రీడా యాప్‌ను, క్రీడా పాలసీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను అందుకుని క్రీడారంగంలో కూడా నూతన ఆవిష్కరణలకు కూటమి ప్రభుత్వం అంకురార్పణ చేసిందన్నారు. క్రీడా సంఘాలకు, క్రీడాకారులకు, క్రీడా పోటీల సమాచారానికి సంబంధించిన సమగ్రమైన సమాచారాన్ని అందించే దిశగా క్రీడా యాప్ ను ఆవిష్కరించినట్టు తెలిపారు. క్రీడా యాప్ ద్వారా క్రీడాకారులకు ఏ విధంగా మెరుగైన సేవలు అందించాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యమంత్రి నూతన సాంకేతిక పరిజ్ఞానానికి పెద్ద పీట వేస్తారని, ఆయన సూచనల మేరకు రాష్ట్రంలో రాబోయే కాలంలో క్రీడాకారుల భవిష్యత్తుకు గట్టి పునాదులు వేసే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన ముఖ్యమంత్రి నూతన ఆలోచనలను పొందుపరచి, ఎన్నో విషయాల కలయికగా రాబోయే తరానికి ఒక దిక్సూచిగా ఉండే విధంగా క్రీడా పాలసీ తయారు చేశామన్నారు. రాష్ట్రంలో క్రీడాకారులకు ప్రోత్సాహకాల విషయంలోను, ఉద్యోగ అవకాశాల విషయంలోను క్రీడా విధానాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో క్రీడాకారులను జాతీయ స్థాయిలో ఏ విధంగా ప్రోత్సహించాలి, అమరావతి కేంద్రంగా 2027 లో జాతీయ క్రీడా పోటీలు నిర్వహించే విధంగా అడుగులు వేస్తున్నామన్నారు.

విద్యా శాఖ, క్రీడా శాఖలు అనుసంధానంతో గ్రామీణ స్థాయిలో ఎలిమెంటరీ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ అందిస్తున్నామని, విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ ఉండటం విద్యా శాఖ నుంచి క్రీడా శాఖకు తోడ్పాటు అందుతుందన్నారు. క్రీడాశాఖలో ఫేక్ సర్టిఫికెట్లు అనే పెను భూతాన్ని అంతం చేసి, టెక్నాలజీ పరంగా రాష్ట్రంలో కొత్త పుంతలు తొక్కే విధంగా ముందుకెళ్లుతున్నామన్నారు.

శాప్ ఛైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ ఇదొక చారిత్రాత్మకమైన ఘట్టమని, క్రీడాకారులకు డిజిటల్ సర్టిఫికెట్స్ అందించడం నూతన విధానానికి అంకురార్పణ అన్నారు. రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు క్రీడా పాలసీ ఉపయోగపడుతుందన్నారు. అర్హులకు పెద్దపీట వేయడానికి క్రీడా యాప్ ను తీసుకొచ్చామన్నారు. నకిలీ సర్టిఫెకెట్స్ ను అరికట్టడానికి క్రీడా యాప్ ఒక మంచి సాధనమన్నారు. ఎంతో మంది క్రీడాకారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక స్ఫూర్తి అని అన్నారు. క్రీడా యాప్ లో అసోసియేషన్ల ద్వారా గాని, స్కూల్స్ ద్వారా గాని ప్రవేశం పొందవచ్చన్నారు.

క్రీడా శాఖ కార్యదర్శి వినయ్ చంద్ మాట్లాడుతూ క్రీడల ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం క్రీడా యాప్ ఒక పెద్ద ముందడుగు అన్నారు. క్రీడా యాప్ కోచ్ లకు, క్రీడాకారులకు అందరికీ ఉపయోగపడుతుందన్నారు. శాప్ వీసీ, ఎండీ గిరీషా మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడల ప్రోత్సాహానికి ఒక మంచి క్రీడా పాలసీ తీసుకొచ్చామన్నారు. ఒలింపిక్స్‌లో పతకాలు తీసుకొచ్చేవారు తెలుగు క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.7 కోట్లు ప్రకటించడం క్రీడలకు మంచి ప్రోత్సాహకర మన్నారు. కార్యక్రమంలో ఆర్చరీ క్రాడాకారిణి జ్యోతి సురేఖ, కరాటే క్రీడాకారిణి పూజ, క్రీడాకారుల అసోషియేషన్లు, సంఘాలు, కోచ్ లు తదితరలు పాల్గొన్నారు.

**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల. గవర్నర్ విశ్వవిద్యాలయ కులపతి జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటునందున, ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు.**





జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 20, డిసెంబర్ 2024



## నలగంపల్లిలో మహిళలతో నారా భువనేశ్వరి ముఖాముఖి... సమస్యల పరిష్కారంపై హామీ...














# ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం

- ట్రస్ట్ ద్వారా విద్యా, వైద్య రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- కుప్పం ఎన్టీఆర్ సర్కిల్‌లో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న నారా భువనేశ్వరి

**కుప్పం,మహానాడు:** ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రజాసేవకే అంకితమని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. పేద ప్రజలకు చేతనైనంత సాయం చేయాలనే ఉద్దేశంతో చంద్రబాబు గారు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ను ప్రారంభించారని, ఆయన ఆశయాలను తాను ముందుకు తీసుకెళ్తున్నానని భువనేశ్వరి చెప్పారు.

కుప్పం బస్టాండ్ సమీపంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. చిరు వ్యాపా



రులకు తోపుడు బండ్లు, మహిళలకు కుట్టు మిషన్లు, దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు , వినికిడి లోపం ఉన్నవారికి పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ....ఎన్టీఆర్ స్ఫూర్తితో ట్రస్ట్ తరపున అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ట్రస్ సభ్యులు, వాలంటీర్ల సహకారంతోనే ఇన్ని కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించ గలుగుతున్నాము.

### ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున సేవలను మరింత విస్తరిస్తాం:

హైదరాబాద్, విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతిలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రక్తదాన శిబిరాలు ప్రారంభించాము. వీటి ద్వారా 8.4 లక్షలమంది లబ్ధి పొందారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న 226 మంది చిన్నారులకు ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్యం అందించాము. అలాగే ట్రస్ట్ తరపున మెడికల్ క్యాంప్స్ నిర్వహిస్తున్నాము. వీటి ద్వారా 20 లక్షల 92 వేల మంది లబ్ధి పొందారు. మెడికల్ క్యాంప్స్ నిర్వహణకు రూ. 22.43 కోట్ల ఖర్చు చేశాము. ఎన్టీఆర్ సంజీవని క్లీనిక్స్ ద్వారా 2 లక్షల 15 వేల 601 మంది లబ్ధి పొందారు. ఉచిత మొబైల్ క్లీనిక్స్ వల్ల 86 వేల మందికి వైద్యం అందించాము.

### ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు ఉచిత విద్య:

ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా తెలంగాణ గండిపేటలో స్కూలు, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ నడుపుతున్నాము. దాని ద్వారా వచ్చిన లాభంతో ఆంధ్రప్రదేశ్ లోని చల్లపల్లిలో స్కూలు నడుపుతున్నాము. ఈ స్కూల్ ద్వారా పేద పిల్లలకు, టీడీపీ కార్యకర్తల కుటుంబాల బిడ్డలకు ఉచితంగా విద్య అందిస్తున్నాము. ప్రతి ఏడాది 300 మంది విద్యార్థులకు ఉచిత విద్య, వసతి కల్పిస్తున్నాము. స్కాలర్ షిప్స్ ద్వారా 4,250 మంది లబ్ధి పొందారు. ఇందుకోసం రూ. 3.44 కోట్లు ఖర్చు చేశాము. 20 వేల మందికి పైగా అనాథ పిల్లలు ఇక్కడ చదువుకుని ఐటీ సహా అనేక రంగాల్లో స్థిరపడ్డారు.

విద్యార్థినులకు ఎడ్యుకేషన్ స్కాలర్ షిప్ కింద రూ. 2 కోట్ల 73 వేలు వెచ్చించాము. 150 మందికి ఉచితంగా డీఎస్సీ కోచింగ్ అందిస్తున్నాము. రూపాయి తీసుకోకుండా శిక్షణ అందిస్తున్న ఫ్యాకల్టీకి మనస్ఫూర్తిగా మాతో చేయి కలిపిన ఫ్యాకల్టీకి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ట్రస్ట్ తరపున కుప్పంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభించాము. 163 మంది మహిళలకు టైలరింగ్ లో 163 మందికి టైలరింగ్ లో శిక్షణ ఇచ్చాము. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున న్యూట్రి ఫుల్ యాప్ తెచ్చాము. విపత్తులు వచ్చినప్పుడు ప్రభుత్వాల కంటే ముందే స్పందించి ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఇప్పటి వరకూ 21 లక్షల మందికి ఆపన్నహస్తం అందించాము.

## డీఎస్సీ విద్యార్థులతో నారా భువనేశ్వరి ముఖాముఖి

**కుప్పం:** కుప్పం పర్యటనలో భాగంగా డీఎస్సీ విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖిలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ 2009లో మన ట్రస్ట్ తరఫున డీఎస్సీ కోచింగ్ తీసుకున్న 36 మందికి టీచర్ పోస్టులు వచ్చాయి. 2017 లో ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున ఆర్మీ కోచింగ్ లో 36 మంది సెలెక్ట్ అయ్యారు. 2012లో డీఎస్సీ



కోచింగ్‌లో 16 మంది, 2017 డీఎస్సీలో 27 మంది ఎంపికయ్యారు. 2018లో ట్రస్ట్ తరుపున శిక్షణ తీసుకున్న వారిలో 12 మంది కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారన్నారు. పదేళ్లుగా ఎంసెట్‌లో మన ట్రస్ట్ ద్వారా శిక్షణ తీసుకుని మెరుగైన ఫలితాలు సాధించారని చెప్పారు. ఈ ఉచిత డీఎస్సీ కోచింగ్ ని



ప్రతి విద్యార్థి ఉపయోగించుకొని ఉపాధ్యాయులుగా సేవలు అందించాలని కోరారు.

ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ.. కోచింగ్ ద్వారా నిరుపేదలందరికీ మేలు జరుగుతోందని చెప్పారు. వీరిలో ఒక విద్యార్థి తనకు ఉద్యోగం వచ్చిన తర్వాత తిరిగి ట్రస్ట్ కే సేవలు అందిస్తానని చెప్పారు. మరో విద్యార్థి సీఎం చంద్రబాబు నాయుడు తనకు రోల్ మోడల్ అన్నారు. అనంతరం డీఎస్సీ విద్యార్థులకు భువనేశ్వరి పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈవో రాజేంద్ర కుమార్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 20, డిసెంబర్ 2024

## రేవంత్.. చిల్లర వ్యూహాలు మమ్మల్ని భయపెట్టవు

- **ఎక్స్‌లో ఎమ్మెల్సీ కవిత**

**హైదరాబాద్:** రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్‌ని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం బనాయిస్తున్న అక్రమ కేసుల డ్రామాను తెలంగాణ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. అసెంబ్లీలో చర్చకు ధైర్యం చేయలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేయడం రాజకీయ అమాయకత్వం తప్ప మరొకటి కాదు. సీఎం రేవంత్ రెడ్డి దయచేసి తెలుసుకోండి. మేము కేసీఆర్‌కి సైనికులం. తెలంగాణ ఉద్యమ పోరాటం నుంచి పుట్టింది. మీ చిల్లర వ్యూహాలు మమ్మల్ని భయపెట్టవు. అవి మా సంకల్పానికి మరింత బలం చేకూరుస్తాయి పోరాటం మాకు కొత్త కాదు.


అక్రమ కేసులతో మా గొంతులను నొక్కలేరు.




## మంత్రి కోమటిరెడ్డి అనుచిత వ్యాఖ్యలపై స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్

**హైదరాబాద్:** అసెంబ్లీ సమావేశాల్లో క్వశ్చన్ అవర్ జరుగుతుండగా మాజీ మంత్రి హరీశ్ రావుపై, మంత్రి కోమటిరెడ్డి చేసిన చేసిన అనుచిత వ్యాఖ్యలపై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. సభ జరుగుతున్నప్పుడు స్పీకర్ నోటీసులో లేకుండా, అనుమతి తీసుకోకుండా, నిరాధార ఆరోపణలు చేయడం అనేది సభా నియమావళి ఉల్లంఘనే అవుతుంది అని స్పీకర్‌కు గుర్తు చేశారు.

**సభా హక్కుల ఉల్లంఘనల వివరాలు**

రూల్ 319 (ii&iii): సభలో గౌరవ సభ్యులపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం లేదా అసభ్యపదజాలం ఉపయోగించడం అనుమతించబడదు. రూల్ 320: సభలో ఎవరిపైనా మాట్లాడాలంటే ముందుగా స్పీకర్‌కు నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది. రూల్ 45: సభా ప్రక్రియకు ఆటంకం కలిగించే చర్యలు సభా నియమావళికి విరుద్ధం. గౌరవ సభ్యులపై సభలో వ్యక్తిగత ఆరోపణలు చేయడం దుర్మార్గమని బిఆర్ఎస్ ఫిర్యాదులో పేర్కొన్నది. అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి కోమటిరెడ్డిపై తగిన చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు బిఆర్ఎస్ పార్టీ విజ్ఞప్తి చేసింది.


సత్తెనపల్లి పట్టణం 21వ వార్డులోని బాప్టిస్ట్ చర్చ్ వారు ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు కన్నా లక్ష్మి నారాయణ


పార్లమెంట్ వద్ద జరిగిన త్రోపులాటలో గాయపడిన బాలాషోర్ ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగిని వెంటనే పార్లమెంట్ నుండి అంబులెన్స్‌లో రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రికి తరలించిన విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

## అరకు కాఫీని ప్రమోట్ చేయండి

- **క్రికెటర్ వేణును కోరిన జీసీసీ చైర్మన్ కిడారి**

**విశాఖ, మహానాడు:** భారత మాజీ క్రికెటర్, ఢిల్లీ క్యాపిటల్ డైరెక్టర్ వేణుగోపాలరావు గురువారం విశాఖపట్నం గల రాష్ట్ర జీసీసీ చైర్మన్ కార్యాలయానికి వెళ్లి మర్యాదపూర్వకంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడు జీసీసీ బలోపేతనికి సలహాలు ఇవ్వాలని కోరారు. అరకు కాఫీని ప్రమోట్ చేయాలని క్రికెట్ స్టేడియంలో అరకు కాఫీ పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని శ్రావణ్ కుమార్ కోరారు.

## సభ్యత్వాల్లో చరిత్ర సృష్టించాం

- **సీఎం చంద్రబాబు నాయుడు**

**అమరావతి, మహానాడు:**
తెలుగుదేశం పార్టీ(టీడీపీ) సభ్యత్వాల నమోదులో 76 లక్షలకు చేరుకుని దేశంలోనే చరిత్ర సృష్టించాం.... అందరి భాగస్వామ్యంతో ఇది సాధ్యం అయ్యింది. ఇప్పటి వరకు తెలుగురాష్ట్రాల్లో 76,89,103 మంది సభ్యత్వం తీసుకున్నారు. పార్టీపై నమ్మకం, విశ్వాసంతో ప్రజలు సభ్యత్వం తీసుకుంటున్నారు. ప్రతి నలుగురిలో ఒకరు టీడీపీ సభ్యులుగా చేరాలనుకుంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, గ్రామస్థాయి కార్యకర్తలతో సీఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, మాట్లాడారు.

దేశలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం టీడీపీకి ఉంది. అది మెంబర్ షిప్ ద్వారా మరోసారి నిరూపితమైంది. కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా రూ.135 కోట్లు మన కార్యకర్తలకు ఖర్చు చేశామని తెలిపారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. రూ.100 సభ్యత్వంతో రూ.5 లక్షల బీమా అందించే ఏకైక పార్టీ టీడీపీ. 685 మంది శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. శాశ్వత సభ్యత్వం ద్వారా వచ్చిన నిధిని కార్యకర్తల కోసం ఖర్చు చేస్తాం. శాశ్వత సభ్యత్వం తీసుకున్న నియోజకవర్గాల్లో మంగళగిరి 71, జీడీ నెల్లూరు 38, పెదకూరపాడు 37తో ముందు వరసలో ఉన్నాయి.

ఈ నెల 30లోపు సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలి. సభ్యత్వం తీసుకున్న వారికి త్వరలోనే కార్డులు అందిస్తాం.

సభ్యత్వం తీసుకున్న వారికి వచ్చే జనవరి నుండి బీమా అమలవుతుంది. అయినప్పటికీ ఇప్పటికే ప్రమాదంలో చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు రూ.2 లక్షల ఆర్థిక సాయం పార్టీ తరపున అందిస్తాం.

ఎంపీలు, ఎమ్మెల్యేలుగా గెలిచి నేడు అధికారంలో ఉన్నారంటే దానికి కారణం పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలే. టీడీపీ బలం కార్యకర్తలే..పార్టీని కాపాడింది వారే. కార్యకర్తలకు న్యాయం చేసి ఆదుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. నేతలు ఈ విషయంలో చొరవ చూపాలి. కార్యకర్తల మనోభావాలు దృష్టిలో పెట్టుకుని నాయకులు పని చేయాలి. పార్టీ జండా మోసింది...మోసేది కార్యకర్తలే. వారిని నిత్యం గౌరవించాలి. ఇప్పటికే మెజార్టీ నామినేటెడ్ పదవులు భర్తీ చేశాం. మిగతా పదువులు కూడా త్వరలో భర్తీ చేస్తాం. అందరి అభిప్రాయాలు తీసుకోవడంతో పాటు మెరిట్ ప్రకారం రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో నామినేటెడ్ పదవులు కేటాయిస్తున్నాం. ఇటీవల జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూడా కూటమిదే పైచేయి సాధించింది.

గత ప్రభుత్వం నీరు - చెట్టు కింద చేసిన పనులకు బిల్లులను చెల్లించకుండా ఇబ్బందులు పెట్టింది. కొందరి అకౌంట్లు కూడా మూసేసింది. ఈ సమస్యను కూడా త్వరలో పరిష్కరిస్తాం. ఎన్డీయే ప్రభుత్వం శాశ్వతంగా అధికారంలో ఉంటే రాష్ట్రానికి, ప్రజలకు మంచి జరుగుతుంది. అధికారంలోకి వచ్చాక సమస్యలు పరిష్కరించుకుంటూ పాలనగాడిన పెట్టాం. గత ఐదేళ్లు విధ్వంస పాలన



జరిగింది. కూటమి ప్రభుత్వం చేపట్టిన అధికారిక కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వాట్సాప్ గవర్నెన్స్ విధానం తెస్తున్నాం. దీని ద్వారా నేరుగా ప్రజల సెల్‌ఫోన్‌కే అవసరమైన సర్టిఫికేట్లు పంపిస్తాం.

గ్రామాల్లో కూడా అభివృద్ధి పనులు మొదలయ్యాయి. నరేగాలో రూ.4,500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టాం. సూపర్-6 పథకాల అమలుకు కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేశాం. పార్టీకి ఎవరూ చెడ్డపేరు తీసుకురావొద్దు. అలాంటి వారిని ఉపేక్షించేది లేదు. ఆరు నెలల కాలంలో అనేక సవాళ్లు, అవరోధాలు ఉన్నా మంచి ఫలితాలు సాధించాం.

## ది జర్నలిస్ట్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ కార్యవర్గం ఎన్నిక

- **అధ్యక్షులుగా బ్రహ్మాండభేరి గోపరాజు ఎన్నిక**

**హైదరాబాద్:** ది జర్నలిస్ట్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్‌కు జరిగిన ఎన్నికల్లో నాన్ అలాటీ ప్యానెల్ ఘన విజయం సాధించింది. మొత్తం 9 డైరెక్టర్స్ పోస్టులకు గాను నాన్ అలాటీ ప్యానెల్ నుంచి 8 మంది పోటీ చేయగా 6 గురు అభ్యర్థులు డైరెక్టర్ లు విజయం సాధించారు. ఈ రోజు జరిగిన కమిటీ సమావేశంలో అధ్యక్షులుగా బ్రహ్మండభేరి గోపరాజుని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఎం.రవీంద్రబాబు, కోశాధికారిగా భీమగాని మహేశ్వర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎం.లక్ష్మీ నారాయణ, సహాయ కార్యదర్శిగా సి.హెచ్.భాగ్యలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నేడు జరిగిన మేనేజింగ్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఈ సందర్భంగా ఎన్నికైన సొసైటీ నూతన అధ్యక్షుడు బ్రహ్మాండభేరి గోపరాజు మాట్లాడుతూ నాన్ అలాటీ సభ్యులకు ఇండ్ల స్థలాలు ఇప్పించడమే తమ మొదటి లక్ష్యమని పేర్కొన్నారు. సొసైటీలోని అలాటీ సభ్యులను కూడా కలుపు



కొని ముందుకు వెళ్తామని తెలిపారు. సొసైటీ పరిధిలోని కాలనీల అభివృద్ధికీ, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు. ఎన్నికైన సభ్యులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేందర్ రెడ్డి ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ కమిటీ సభ్యులు డి.కమలాచార్య, తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజుల వ్యవధిలో రూ.87 లక్షల విలువగల 435 మొబైల్ ఫోన్లు స్వాధీనం

- **మొబైల్ హంట్‌తో తిరుపతి పోలీసులు రికవరీ**
- **రాష్ట్రంలో ప్రథమం**
- **ఎస్పీ సుబ్బారాయుడు వెల్లడి**

**తిరుపతి, మహానాడు:** తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం తిరుపతి జిల్లాలో సెల్ ఫోను పోగొట్టుకున్న వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొబైల్ హంట్ ( వాట్సాప్ - 9490617873) అప్లికేషన్ సేవల ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు 11 విడతలలో 3840 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. వాటిని బాధితులకు అందజేశారు. వీటి విలువ సుమారు రూ.6,69,40,000. తాజాగా 12వ విడతలో నెల రోజుల వ్యవధిలోనే సుమారు



రూ.87,00,000 విలువ గల 435 మొబైల్ ఫోన్ల స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు విలేఖర్ల సమావేశంలో వెల్లడించారు. వీటిని బాధితులకు అందజేశారు. ఇప్పటి వరకు మొబైల్ హంట్ అప్లికేషన్ ద్వారా 12 విడతలకు మొత్తం రూ.7,56,40,000 విలువగల 4,275 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని, బాధితులకు అప్పగించినట్లు తెలిపారు. సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) లో ఫిర్యాదు చేసిన సెల్ ఫోన్ల రికవరీలో తిరుపతి జిల్లా రాష్ట్రంలో ప్రథమ సస్థానంలో ఉందని తెలిపారు.

ప్రజలు ఎవరైనా తమ మొబైల్ ఫోన్లు పోతే పోలీస్ వారు ఏర్పాటు చేసిన మొబైల్ హంట్ 9490617873 నెంబర్ కు వాట్సాప్‌లో హాయ్ లేదా హెల్ప్ అని మెసేజ్ చేస్తే వచ్చే లింక్‌లో తమ వివరాలను పూరించాలి లేదా సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ లో ఫిర్యాదు చేస్తే సెల్ ఫోన్ లో ఉన్న సమాచారం దుర్వినియోగం కాకుండా సెల్‌ఫోన్ బ్లాకు అవుతుంది. అలాగే పోగొట్టుకున్న ఫోన్‌ను త్వరితగతిన రికవరీ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నా..

- **జాతీయ రైతు దినోత్సవం సదస్సులో ఎంపీ పుట్టా మహేష్ కుమార్**


**ఢిల్లీ/ఏలూరు:** రైతు కుటుంబం నుంచి వచ్చిన తాను అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పని చేస్తున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఫార్మర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఢిల్లీలో గురువారం జరిగిన సదస్సుకు ఎంపీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎంపీగా విజయం సాధిం చిన అనంతరం పామాయిల్,



పొగాకు, ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరించినట్లు ఎంపీ వెల్లడించారు. ఎన్నికల సమయంలో పామాయిల్ టన్ను రూ.12 వేలు ధర పలకగా రూ.17 వేలు గిట్టుబాటు ధర కల్పిస్తా మని ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడటంతో ప్రస్తుతం రైతులకు రూ.20 వేలు పైచిలుకు గిట్టుబాటు ధర లభిస్తుందని తెలిపారు. పంట ఉత్పత్తిపై పరిమితి ఉండటం వల్ల తాం ఆర్థికంగా నష్టపోతున్నామని పొగాకు సాగు చేస్తున్న రైతులు ఎంపీగా గెలిచిన మరునాడే తన ఎదుట గోడు వెళ్ళబోసుకున్నారని, సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పంట ఉత్పత్తి పరిమితిని ఎత్తి వేయించడం వల్ల పొగాకు రైతులకు రూ.110 కోట్ల మేర లబ్ధి చేకూరిందని ఎంపీ స్పష్టం చేశారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 20, డిసెంబర్ 2024

ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ పురపాలకశాఖ మంత్రి నారాయణతో కలిసి, ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడుతో సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో భేటీ అయ్యారు.



# యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా 3 సంస్థలతో సీడాప్ ఒప్పందాలు

- మంత్రి లోకేష్ సమక్షంలో సీడాప్‌తో అవగాహన ఒప్పందాలు
- విదేశాల్లో ఉద్యోగాల కల్పనకు 2కామ్‌తో కీలక ఒప్పందం

**అమరావతి:** రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్ మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ ప్రైజ్ డెవలప్ మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్) 3 ప్రధాన సంస్థలతో కీలక ఒప్పందాలు చేసుకుంది. ఉండవల్లి నివాసంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో సీడాప్ ఛైర్మన్ గునుపాటి దీపక్ రెడ్డి ఆధ్వర్యాన ఈ ఒప్పందాలు జరిగాయి. 2కామ్స్ గ్రూప్, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, సెంచూ రియన్ సంస్థలతో ఈ అవగాహన ఒప్పందాలు కుదుర్చు కున్నారు. రాష్ట్రంలో ఎంటర్ ప్రైజ్ డెవలప్ మెంట్, స్వయం ఉపాధి, ఆర్థికంగా



వెనుకబడిన కుటుంబాల ఆదాయాన్ని పెంచడం, అదనపు ఆదాయం కల్పించడం ఈ ఒప్పందాల ప్రధాన లక్ష్యం.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో యువతకు రాబోయే అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పించేందుకు ప్రజాప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నట్లు చెప్పారు.గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు సీడాప్ పెద్దఎత్తున స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు.



యువతకు విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేలా అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు సీడాప్ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. సీడాప్ ఛైర్మన్ గునుపాటి దీపక్ రెడ్డి మాట్లాడుతూ... సీడాప్ ఆధ్వర్యాన వివిధరంగాల్లో యువతకు పెద్దఎత్తున స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తున్నామని అన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ సహకారంతో అమలుచేస్తున్న దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన (డిడియుజికెవై) లక్ష్యానికి అనుగుణంగా ఎంప్లాయ్ మెంట్ ఓరియంటెడ్ స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్, వీసా సపోర్టు కార్యక్రమాలను సీడాప్ అందిస్తోందని చెప్పారు.

## 2కామ్స్ ద్వారా యువతకు విదేశీ ఉద్యోగాలు

జర్మనీతోపాటు అంతర్జాతీయంగా డిమాండ్ కలిగిన వృత్తినిపుణులకు ఉద్యోగాలు కల్పించేలా సీడాప్, 2కామ్స్ సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. హెల్త్ కేర్ తోపాటు ఇతర రంగాల్లో స్కిల్డ్, అన్ స్కిల్డ్ అభ్యర్థులకు తాము విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తామని 2కామ్స్ గ్రూప్ సిఇఓ ప్రశాంత్ పాషియా తెలిపారు. తొలివిడతగా రాబోయే రెండేళ్లలో 2000 మంది అభ్యర్థులను విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. 2కామ్స్ సూచనమేరకు విదేశాల్లో డిమాండ్ ఉన్న ఆయా రంగాల్లో వృత్తినిపుణులకు సీడాప్ సంస్థ స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ ఇస్తుందని తెలిపారు.

జర్మనీలో 1100 మంది స్కిల్డ్ నర్సులు, 400మంది స్కిల్డ్ మెకాట్రానిక్స్, 300మంది ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్స్ లకు, ఖతార్ దోహాలో 200మంది హెూమ్ కేర్ నర్సులకు తాము ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. ఈమేరకు 2కామ్స్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ ఎం.అగస్టీన్, సీడాప్ సిఇఓ నారాయణస్వామి ఎంఓయుపై సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం అంతర్జాతీయ ఉద్యోగాలకు అవసరమైన శిక్షణా కార్య క్రమాలను సీడాప్ నిర్వహిస్తుంది. భాషా శిక్షణ, వీసా ప్రాసె సింగ్, విదేశీ ప్లేస్‌మెంట్‌కు అవసరమైన మద్దతు 2coms సంస్థ అందిస్తుంది.

## గ్రామీణ యువత ఉపాధి కోసం సెంచూరియన్‌తో ఒప్పందం

2029నాటికి ఆంధ్రప్రదేశ్‌లో 30వేల ఫుడ్ ప్రాసెసింగ్



పరిశ్రమలు స్థాపనకు ఔత్సాహికులను ప్రోత్సహించేందుకు 679మంది డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ (డిఆర్ పి)లకు శిక్షణ ఇచ్చేలా ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, సీడాప్ మధ్య మరో అవగాహన ఒప్పందం కుదిరింది. డిఆర్ పి ఉద్యోగాల కోసం అర్హత కలిగిన నిరుద్యోగ యువతను గుర్తించడం, ఎంపిక చేయడం, శిక్షణ ఇవ్వడం వంటి కార్యక్రమాలను సీడాప్ చేపడుతుంది. ఈమేరకు ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఇఓ గెడ్డం శేఖర్ బాబు, సీడాప్ సిఇఓ నారాయణస్వామి ఎంఓయుపై సంతకాల చేశారు. ఎపిలోని గ్రామీణ ప్రాంతాల్లో 18-35సంవత్సరాల నడుమ వయసు కలిగిన స్కూలు, కళాశాల డ్రాపౌట్స్ ను గురించి పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేలా నెల్లిమర్లలోని కట్ మ్యాప్ (సెంచూరియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మేనేజ్ మెంట్, ఆంధ్రప్రదేశ్), సీడాప్ నడుమ మరో అవగాహన ఒప్పందం కుదిరింది.

ఈ అవగాహన ఒప్పందంపై కట్ మ్యాప్ రీజనల్ డైరక్టర్ జెఎం రావు, సీడాప్ సిఇఓ సంతకాలు చేశారు. స్వయం ఉపాధి-ఆధారిత నైపుణ్య కార్యక్రమాలను అభివృద్ధి చేయడం, దుస్తుల తయారీ, ఆటో విడిభాగాలు, డ్రాగన్ ఫ్రూట్ సాగు, స్మార్ట్ వ్యవసాయం, డ్రోన్ టెక్నాలజీ వంటి రంగాలలో ఎంటర్‌ప్రైజ్ క్లస్టర్‌లను రూపొందించి యువతకు శిక్షణ ఇస్తారు. రాబోయే రెండేళ్లలో 30వేలమందికి 30,000 ఉపాధి కల్పించేలా ఒప్పందం కుదిరింది.

# ఆరు నెలల్లో 3.14 లక్షల పెన్షన్లు కట్

- అది విజన్ కాదు. 420
- మేనిఫెస్టోను ఎగ్గొట్టే ప్రణాళికది
- చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని నిద్ర లేపడమే.
- ఎక్కడ చూసినా లిక్కర్, శ్యాండ్ మాఫియానే.
- ఎమ్మెల్యేలు దోచుకుంటున్నారు.
- సీఎం సహా, నీకింత.. నాకింత అని పంచుకుంటున్నారు.
- కరెంటు బిల్లులు షాక్ కొడుతున్నాయి.
- ప్రతిపక్షంలో కష్టాలు, కేసులు సహజం
- మనకూ మంచి టైం వస్తుంది.
- నన్నే 16 నెలలు జైల్లో పెట్టారు
- ప్రజల అండతో ముఖ్యమంత్రిగా వచ్చాను
- ఎవరూ భయపడొద్దు.
- ఉమ్మడి అనంతరపురం జిల్లాలో పార్టీకి చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులతో తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌లో సమావేశమైన మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్

**తాడేపల్లి:** ఆరు నెలలకే చంద్రబాబునాయుడు ప్రభుత్వం మీద తీవ్ర స్థాయిలో వ్యతిరేకత కనిపిస్తోంది. ఇంతటి వ్యతిరేకత గతంలో ఏ ప్రభుత్వం మీదా లేదు. ప్రతి ఇంటికి మనం మంచి చేస్తే.. ఆయన ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరికీ మంచి చేస్తానని హామీ ఇచ్చాడు. మనమంతా ఎమ్మెల్యేల తరపున ప్రచారానికి వెళ్లినప్పుడు మనల్ని ఆప్యాయతతో ప్రజలు ఆదరించారు. మన మీద వ్యతిరేకత లేదు. కానీ పది శాతం మంది చంద్రబాబు మాటలను నమ్మారు. దానికి కారణం కూడా మనమే. అంత గొప్ప పాలన మనం అందించగలిగాం కాబట్టే.. చంద్రబాబు మభ్యపెట్టగలిగాడు, ప్రజలను ఆశపెట్టగలిగాడు. జగన్ చేసి చూపించాడు కాబట్టి చంద్రబాబు కూడా చేసి చూపిస్తాడేమో అని ఆశపడ్డారు.

చంద్రబాబు ఆయన పార్టీ అభ్యర్థులు ఏ ఇంటికి వెళ్లినా ఇంట్లో ఎవ్వరినీ వదిలిపెట్టలేదు. ఒక మనిషి ఈ స్థాయిలో మోసం చేయగలుగుతాడా అన్నంత గొప్ప మోసం చేశారు. ఏ ఇంటికి వెళ్లినా చిన్నపిల్లలతో సహా నీకు రూ.15 వేలు, నీకు రూ.15 వేలు అని వారి తల్లులైతే నీకు రూ.18 వేలు, ఆ అమ్మలకు తల్లులు, అత్తలు కనిపిస్తే నీకు రూ.48 వేలు అని, 20 ఏళ్లు దాటిన పిల్లవాడు ఇంట్లో కనిపిస్తే రూ.36 వేలు అని, కండువా వేసుకుని ఇంట్లోంచి రైతు బయటకు వస్తే నీకు రూ.20 వేలు అని ఇంట్లో ఎవరినీ వదిలిపెట్టకుండా ఆశపెట్టారు.

ఇవాళ ఆరు నెలల గడవకముందే చంద్రబాబు చెప్పిన మాటలు మోసాలై కంటికి కనిపిస్తున్నాయి.

ఆరోజు నేను ఎన్నికల్లో చెప్పాను. చంద్రబాబును నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే అని. చంద్రబాబును నమ్మడం అంటే పులినోట్లో తలపెట్టడమే అని.. ఇవాళ ఆరు నెలల తిరక్క ముందే అదే కనిపిస్తోంది. ఇప్పుడు ప్రతి ఇంట్లో ఒకటే మాట వినిపిస్తోంది. జగన్ పలావు పెట్టాడు. చంద్రబాబు బిర్యానీ పెడతానన్నాడు. పలావు, బిర్యానీ రెండూ పోయాయి. ఏమీ లేకుండా చంద్రబాబు రోడ్డు మీద నిలబెట్టాడు అన్న చర్చ నడుస్తోంది.

ఒకవైపు మనం ఇస్తున్న పథకాలు పూర్తిగా నిలిపివేశాడు. మరోవైపు ఆయన ఇస్తానన్న సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికెగిరిపోయాయి. మరోవైపు చంద్రబాబు బాదుడే బాదుడు



మొదలైంది. ముట్టుకుంటే కరెంటు బిల్లలు షాక్ కొడుతున్నాయి. ఆరు నెలల తిర్కక మునుపే రూ.15 వేల కోట్లు కరెంటు బిల్లలు షాకుల రూపంలో వేయగలిగిన దుర్మార్గుడు చంద్రబాబు మాత్రమే. ఇన్ని విపరీతమైన పరిస్థితుల మధ్య స్కామ్‌ల మీద స్కామ్‌లు జరుగుతున్నాయి. లిక్కర్, శాండ్ మాఫియాతో పాటు ప్రతి నియోజకవర్గంలోనూ పేకాట క్లబ్బులు. ఇవన్నీ కాకుండా ఏ నియోజకవర్గంలోనైనా ఫ్యాక్టరీ నడుపుకోవాలన్నా, మైనింగ్ చేయాలన్నా ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లి డబ్బులివ్వాల్సిందే. ప్రతి విషయంలోనూ నాకింత.. నీకింత అని ఎమ్మెల్యే నుంచి ముఖ్యమంత్రి వరకు పంచుకుంటున్న పరిస్థితులు.

ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యమబాట పట్టడానికి మనం ఇవాళ కలిసి అడుగులు వేస్తున్నాం. ఏ నాయకుడైనా ప్రజల తరపున స్పందించ గలగాలి. వారి సమస్యలపై పోరాటం చేయాలి. దీనిపై పార్టీ నాయకత్వాన్ని చైతన్యం చేస్తున్నాం. అప్పుడే ప్రజల్లో అటువైపు అధికార పార్టీ మీద పెరుగుతున్న వ్యతిరేకత మనకు సానుకూలంగా మారుతుంది. ఆరు నెలలకే మనం పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చింది. చంద్రబాబు పాలన అలా నడుస్తోంది.

ప్రజలు, రైతులు ఇబ్బంది పడుతున్న విషయం మన కళ్లెదుటే కనిపిస్తోంది.

రైతులకు గతంలో పెట్టుబడి సహాయం రైతు భరోసా కింద ఇచ్చిన రూ.13,500 గాలికెగిరిపోయింది. రూ.20 వేలు ఇస్తానన్న పెట్టుబడి సాయం కూడా మోసమని తేలిపోయిన పరిస్థితుల్లో రైతు సాగు చేస్తున్నాడు. రైతులకు ఉచిత పంటల బీమా దక్కే పరిస్థితి పోయింది. ఆర్బీకేలు నిర్వీర్యం అయిపోయాయి. ఇ%-%క్రాపింగ్ ఎక్కడా కనిపించడం లేదు. గతంలో మనం ఆర్బీకేల ద్వారా దళారీ వ్యవస్థ లేకుండా ప్రతి రైతుకు కనీస మద్ధతు ధర వచ్చేటట్టుగా ధాన్యం కొనుగోలు చేసి.. వెంటనే పైకం చెల్లించేలా అక్కడే 'ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్'



(ఎఫ్‌టీఓ) కూడా ఇచ్చి, మనం తోడుగా ఉంటే.. ఇవాళ అదే రైతులకు కనీస మద్ధతు ధర రాకపోగా, అంత కంటే రూ.300 నుంచి రూ.400 వరకు తక్కువకు అమ్ముకోవాల్సిన దుస్థితి వచ్చింది. అందుకే వారికి మద్ధతుగా ఆందోళన కార్యక్రమం చేశాం.

పట్టుకుంటే షాక్ కొట్టేలా ఉన్న విద్యుత్ బిల్లుల మీద ఈనెల 27న ఆందోళనకు పిలుపునిచ్చాం. ఇప్పటి వరకు 6 నెలల వరకు రూ.6 వేల కోట్ల బాదుదు మాత్రమే. రేపటి నెలలో మరో రూ.9 వేల కోట్ల బాదుడు ఉండబోతుంది. ఇలాంటి పరిస్థితులలో మహిళలు నిరసన తెలుపుతూ బిల్లులు కాల్చుతున్న పరిస్థితి. ఈ దఫా కరెంటు బిల్లుల పెరుగుదలకు నిరసనగా ప్రజలకు తోడుగా ఉండే కార్యక్రమాన్ని నియోజకవర్గ స్థాయిలో చేయబోతున్నాం.

మన ప్రభుత్వ హయాంలో ప్రతి 3 నెలలకొకసారి, త్రైమాసికం అయిన వెంటనే పిల్లల తల్లులకు డబ్బులిచ్చి వారి చదువులుకు తోడుగా ఉండేవాళ్లం. ఈరోజు పిల్లలుకు విద్యాదీవెన, వసతి దీవెన రాక ఇబ్బంది పడుతున్నారు. మనం జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు సంబంధించిన ఫీజు రీయింబర్స్ మెంట్ ఏప్రిల్‌లో వెరిఫై చేసి మే నెలలో ఇచ్చే వాళ్లం. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు త్రైమాసికాలు గడిచిపోయాయి.

ఇంకా ఏఫ్రిల్‌లో వసతి దీవెన కింద డబ్బులిచ్చే వాళ్లం. ఇప్పుడు అది కూడా ఎగిరిపోయింది. మొత్తంగా ఫీజులకు సంబంధించి నాలుగు దఫాలు విద్యాదీవెన రూ.2,800 కోట్లు, వసతి దీవెన రూ.1100 కోట్లు మొత్తం రూ.3,900 కోట్లు పిల్లలకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకపోవడం వల్ల.. పిల్లలు డబ్బులు కట్టలేక చదువులు మానివేస్తున్నారు. పనులకు వెళు_న్నారు. ఈ పిల్లలకు అండగా వారికి తోడుగా ఉండే కార్యక్రమం జిల్లా యూనిట్‌గా జనవరి 3న చేయబోతున్నాం.

ప్రతిపక్షంలో కష్టాలు, కేసులు సహజం. మనకూ తప్పని సరిగా టైమ్ వస్తుంది. ప్రజలకు తోడుగా, ప్రజల తరపున వారికి అండగా గొంతు విప్పాల్సిన తరుణమిది. అప్పుడే మనం నాయకులుగా ఎదుగుతాం. నాయకులుగా ఎదగడానికి ఇదొక అవకాశం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు, నష్టాలు ఉంటాయి. కేసులు ఉంటాయి. జైల్లో కూడా పెడతారు. నేను మీ అందరికీ చెబుతున్నాను. కష్టాలు ఎల్లకాలం ఉండవు. కష్టం తర్వాత సుఖం ఉంటుంది. ఏ కష్టం ఎవరికి వచ్చినా నా వైపు చూడండి. నన్ను 16 నెలలు పెట్టారు. ప్రతిపక్షం ఉండదు. అడిగే వాడు ఉండదని నన్ను 16 నెలలు జైల్లో పెట్టారు.

అప్పుడు రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉంది. కాంగ్రెస్, టీడీపీ కలిసి నామీద కేసులు పెట్టారు. ఏమైంది మరలా ప్రజల అభిమానంతో ముఖ్యమంత్రి అయ్యాను. పగలు తర్వాత రాత్రి వస్తుంది. మరలా మన టైం వస్తుంది. జమిలి వస్తుందంటున్నారు. దేనికైనా మనం సిద్ధమే. ఎవ్వరూ, ఎక్కడా భయపడొద్దు. దేన్నైనా ఢీకొందాం. మీ అందరికీ జగన్మోహన్‌రెడ్డి, పార్టీ అండగా ఉంటుంది.

ప్రజాస్వామ్య బద్ధంగా జరగాల్సిన సాగునీటి సంఘాల ఎన్నికలను అపహాస్యం చేశారు. బుల్డోజ్ చేసి ఎన్నికలు జరిపి.. రైతులు సంతోషంగా ఉన్నారని చెబుతున్నారు. రైతులు సంతోషంగా ఉన్నారని మీకు అనిపిస్తే రాజీనామా చేసి బయటకు రండి. అప్పుడు పెట్టుబడి సాయం కోసం అడుగుతున్న రైతులు మీకు గుర్తుకు వస్తారు. ఉచిత బీమా కోసం అడుగుతున్న రైతులు గుర్తుకు వస్తారు.

విజన్-2047 అంటున్నాడు. చంద్రబాబూ ఏడు నెలల క్రితం నువ్వు, నీ ఎల్లో మీడియా కలిసి మేనిఫెస్టో పేరుతో ప్రచారం చేసి ఊదరగొట్టారు. రూ.15 వేలు నుంచి రూ.48 వేల వరకు హామీలిచ్చుకుంటూ వెళ్లారు. ఇక్కడ ఏడు నెలల క్రితం మేనిఫెస్టో అని చెప్పిన హామీలకే దిక్కులేదు కానీ, విజన్-2047 అంటున్నాడు. వీరి విజన్, ఆ డాక్యుమెంట్ చూస్తే ఆశ్చర్యం అనిపిస్తుంది.

## ఆరు నెలల్లో 3.14 లక్షల పెన్షన్లు కట్

మార్చి, ఏప్రిల్ నెలలో 66,34,742 పెన్షన్లు మన ప్రభుత్వ హాయంలో ఉండేవి. చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఆరు నెలలైంది. డిసెంబరులో పంపిణీ చేసిన పెన్షన్లు సంఖ్య 63,20,222 అంటే 3.14 లక్షల పెన్షన్లు కట్ చేశారు. కొత్త పెన్షన్లు ఒకరికి ఇవ్వకపోగా.. ఉన్న పెన్షన్లు కట్ చేస్తున్నారు. రెండు మూడు నెలల్లో ఇంకా, 3 లక్షల నుంచి 4 లక్షల పెన్షన్లు కట్ చేయడానికి సిద్ధం అవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మనం పోరుబాటకు సిద్ధం కావాలి. ఈ పోరు బాటలో వైయస్సార్సీపీ జెండాను రెపరెపలాడించే విధంగా పోరాటం చేయాలని, ప్రతి గ్రామంలో వైయస్సార్సీపీ జెండాను ఎగుర వేయడానికి సిద్ధం కావాలని అభ్యర్థిస్తున్నాను.

జనవరి చివరి వారం నుంచి నేను పార్లమెంటు జిల్లాల్లో పర్యటిస్తాను. వారంలో ప్రతి బుధవారం, గురువారం రాత్రి అక్కడే బస చేసి కార్యకర్తలతో మమేకమవుతాను. 'కార్యకర్తలతో జగనన్న పార్టీ బలోపేతానికి దిశ నిర్దేశం' పేరుతో కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాను. ఈ కార్యక్రమం మొదలయ్యేలోగా మండల స్థాయి నుంచి మొదలై నియోజకవర్గ, జిల్లా స్థాయి వరకు పార్టీ అనుబంధ విభాగాల కమిటీల నియామకాలన్నీ పూర్తి చేయాలి. పార్టీ నిర్మాణం చాలా ముఖ్యమైన కార్యక్రమం. ఇదంతా ఆర్గనైజ్డ్‌గా తీసుకు రావాలి. నా కార్యక్రమం మొదలైన తర్వాత మీరు నేను కలిసి మండల స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు తీసుకుని పోదాం. విలేజ్ కమిటీలు, బూతు కమిటీలు నియామకం పూర్తి చేస్తాం.

మనం సోషల్ మీడియాలో చాలా చురుగ్గా ఉండాలి. జనరేషన్ మారింది. ప్రతి కార్యకర్తకు ఫేస్‌బుక్, యూట్యూబ్, ట్విటర్ వంటి అన్ని సోషల్ మీడియా అకౌంట్లు ఉండాలి. గ్రామ స్థాయిలో ఎక్కడ ఏ అన్యాయం జరిగినా ప్రశ్నించాలి. ఎవరికైనా పెన్షన్ రాకపోయినా, బిల్లుల బాదుడు పైనా ప్రశ్నిస్తూ ప్రతి గ్రామం నుంచి విప్లవ ధోరణిలో ప్రశ్నించాలి.

గ్రామ స్థాయి నుంచే ప్రశ్నించే స్వరం ఉండాలి. అప్పుడు చైతన్యం వస్తుంది. ఈసారి మన టార్గెట్ చంద్రబాబు సింగిల్ డిజిట్ దాటకూడదు. అది కచ్చితంగా జరుగుతుంది.

12

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 20, డిసెంబర్ 2024



## రామ్ చరణ్ అద్భుతమైన స్క్రీన్‌ప్రెజెన్స్ ఉన్న ఆర్టిస్ట్ : డైరెక్టర్ శంకర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఎస్.శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'గేమ్ చేంజర్' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా



నటించారు. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఈ క్రమంలో దర్శకుడు శంకర్ కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఈ చిత్రానికి, ఆ పాత్రకు రామ్ చరణ్‌ను ఎంపిక చేసుకోవడానికి గల కారణాన్ని శంకర్ వివరించారు. ట్రిపుల్ ఆర్ రిలీజ్‌కి ముందే ఈ సినిమా చేయాలని రామ్ చరణ్ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో రామ్ చరణ్ నటిస్తే బాగుంటుందని దిల్ రాజు భావించారు. నాకు కూడా అదే పర్‌ఫెక్ట్ ఛాయిస్ అనిపించింది. నా కథలు యూనివర్సల్ అప్పీల్ ఉంటుంది. కాబట్టి ఓ పెద్ద హీరో అయిన బాగుంటుందని అనుకుని రామ్ చరణ్‌తో ప్రయాణం ప్రారంభించాం.

రామ్ చరణ్‌ని చూస్తే.. లోలోపల ఏదో తెలియని శక్తిని కంట్రోల్ చేసి పెట్టుకుంటున్నట్టుగా అనిపిస్తుంది. టైం, సందర్భంగా వచ్చినప్పుడు ఆ శక్తి విస్ఫోటనం చెందుతుందా? అన్నట్టుగా ఉంటుంది. డీప్ పెర్ఫార్మెన్స్ ఇవ్వగల గొప్ప ఆర్టిస్ట్. మంచి స్క్రీన్ ప్రెజెన్స్ ఉన్న రామ్ చరణ్ ఎలాంటి సీన్ అయినా అద్భుతంగా, అందంగా హ్యాండిల్ చేస్తారు' అని తెలిపారు. అవినీతి రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేసే ఐఏఎస్ అధికారిగా రామ్ చరణ్ కనిపించున్నారు.



## 'సంక్రాంతికి వస్తున్నాం' లవ్ నెంబర్ మీను రిలీజ్

విక్టరీ వెంకటేష్ హైలీ యాంటిసిపేటెడ్ హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'సంక్రాంతికి వస్తున్నాం' ఎక్స్‌టెన్సీవ్ ప్రమోషన్లతో ఇప్పటికే స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేసి ఆడియన్స్ దృష్టిని ఆకర్షించింది. ఇందులో వెంకటేష్ ఎక్స్ కాప్ పాత్రలో, ఐశ్వర్య రాజేష్ అతని భార్యగా, మీనాక్షి చౌదరి అతని ఎక్స్ లవర్ గా కనిపించనున్నారు. బ్లాక్ బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు, గ్లోబల్ టాప్ 20 వీడియోల లిస్టు లోకి ఎంటరైయింది. సెకండ్ సింగిల్ 'మీను' ప్రోమో వెంకటేష్ పుట్టినరోజున విడుదలై ఫుల్ కోసం ఉత్సాహాన్ని రేకెత్తించింది, ఈ రోజు ఫుల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఇన్స్‌టంట్ గా కనెక్ట్ అయ్యే మరో మెస్మరైజింగ్ నెంబర్ ని భీమ్స్ కంపోజ్ చేశారు. భార్య పాత్ర పోషించిన ఐశ్వర్య రాజేష్ తో తన ప్రేమ కథను వెంకటేష్ వివరిస్తున్నట్లు ఈ పాట చిత్రీకరించారు. పోలీస్ అకాడమీలో ట్రైనర్‌గా పనిచేస్తున్నప్పుడు, అతను తన ట్రైనీ మీనాక్షితో ప్రేమలో పడతాడు. వారు వివిధ ప్రదేశాలను సందర్శిస్తారు, కలిసి కొన్ని మంచి క్షణాలను పంచుకుంటారు. వారి సాన్నిహిత్యం ఉన్నప్పటికీ, అతను ఆమెను ముద్దు పెట్టుకోకుండా తప్పించుకుంటాడు, తన మొదటి ముద్దు తన భార్యతో మాత్రమే అని రివిల్ చేస్తాడు.

## 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' పుస్తకావిష్కరణలో దర్శకులు వంశీ

''నేను 'అన్వేషణ' సినిమా తీయడానికి హిచ్‌కాక్ కూడా ఓ ప్రేరణ. ప్రముఖ నిర్మాత ఏడిద నాగేశ్వరరావు వీసీఆర్ కొన్నప్పుడు అందులో 'సైకో' చూశా. హిచ్‌కాక్ తీసిన




మొత్తం 53 సినిమాలు చూసిన వ్యక్తిని నేను. ఆ విషయం పులగం చిన్నారాయణకు తెలుసు. నా ఆఫీసులో ప్రతి గోడ మీద హిచ్‌కాక్ గుర్తులు ఉన్నాయి. సినిమాకు అవసరమైనవి మూడు... స్క్రిప్ట్, స్క్రిప్ట్, స్క్రిప్ట్ అని చెప్పాడు హిచ్‌కాక్. ఆయన మీద పులగం చిన్నారాయణ, రవి పాడి గొప్ప పుస్తకం తీసుకొచ్చారు. ఇదొక అద్భుతం. రచయితలు ఇద్దరూ నాకు సన్నిహితులు. ఈ పుస్తకం తొలి ప్రతిని చూసి థ్రిల్ అయ్యా" అని సుప్రసిద్ధ దర్శకులు వంశీ చెప్పారు. ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా, అలానే ఆయన తొలి సినిమా విడుదలై వందేళ్లు అయిన సందర్భంగా హిచ్‌కాక్ సినీ జీవితంపై 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' పేరుతో సీనియర్ జర్నలిస్ట్, సినీ రచయిత పులగం చిన్నారాయణ – ఐఆర్ఎస్ అధికారి రవి పాడితో కలిసి పుస్తకం తీసుకొచ్చారు. ఇందులో 45 మంది దర్శకులు, ఏడు మంది రచయితలు, పది మంది జర్నలిస్టులు రాసిన మొత్తం 62 వ్యాసాలు ఇందులో ఉన్నాయి. హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సుప్రసిద్ధ దర్శకులు వంశీ ఆవిష్కరించి తొలి ప్రతిని దర్శకులు హరీష్ శంకర్‌కు, రెండో ప్రతిని సీనియర్ నటులు నాజర్‌కు అందజేశారు. తొలి ప్రతిని 'సంతోషం' మ్యాగజైన్ అధినేత, నిర్మాత సురేష్ కొండేటి ఐదు వేల రూపాయలు ఇచ్చి తీసుకున్నారు.




## కిరణ్ అబ్బవరం "దిల్ రూబా"

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం కొత్త చిత్రానికి "దిల్ రూబా" అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్ మరియు ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా టైటిల్ అనౌన్స్ మెంట్ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. ఈ పోస్టర్ లో కిరణ్ అబ్బవరం యూనిక్ స్టైల్, యాటిట్యూడ్‌తో కనిపిస్తున్నారు. 'హిస్ లవ్, హిస్ యాంగర్..' అనే కొటేషన్ కిరణ్ అబ్బవరం క్యారెక్టర్ ను రిఫ్లెక్ట్ చేస్తోంది. లవ్, రొమాంటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా "దిల్ రూబా" సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకోనుంది.

## "కిల్లర్" సెకండ్ షెడ్యూల్ పూర్తి

"శుక్ర", "మాటరాని మౌనమిది", "ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ "కిల్లర్" అనే సెన్సేషనల్ సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా పాత్రలో నటిస్తుండటం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్ గా నటిస్తుండగా..మరో ఇద్దరు హీరోలుగా విశాల్ రాజ్, గౌతమ్ యాక్ట్ చేస్తున్నారు. ఏయు అండ్‌ఐ మరియు మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ.పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్‌లో నిర్మాణ మవుతున్న రెండవ చిత్రమిది. "కిల్లర్" పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమా సెకండ్ షెడ్యూల్ పూర్తి చేశారు. రామోజీ ఫిలిం సిటీ, వికారాబాద్ ఫారెస్ట్ ఏరియా, హైదరాబాద్‌లో ఈ షెడ్యూల్ చిత్రీకరణ జరిపారు. సెకండ్ షెడ్యూల్‌లో హీరో పూర్వాజ్, హీరోయిన్ జ్యోతి పూర్వజ్ మరో ఇద్దరు హీరోలు విశాల్ రాజ్, గౌతమ్ పాల్గొన్నారు.



## శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ ట్రైలర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ : వంశీ నందిపాటి




వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'. రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. అనన్య నాగళ్ల, సీయా గౌతమ్ కీలక పాత్రలు పోహిస్తున్న ఈ చిత్రాన్ని లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించారు. క, పొలిమేర 2, కమిటీ కుర్రోళ్లు చిత్రాలతో విజయాలు అందుకున్న వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు.

ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. రీసెంట్ గా రిలీజైన ట్రైలర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం డిసెంబర్ 25న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ సక్సెస్ రైడ్ ప్రెస్ మీట్ ని నిర్వహించారు. వంశీ నందిపాటి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. 3 మిలియన్ డిజిటల్ వ్యూస్ ని క్రాస్ చేయడం సినిమాకి బిగ్ ఎచీవ్ మెంట్. ట్రైలర్ కి మంచి రివ్యూస్ వచ్చాయి. ఈ సినిమా అందరినీ ఇంప్రెస్ చేస్తుంది. ఈ సినిమాలో కథే హీరో. కథని నమ్మే ఈ సినిమాతో ముందుకు వెళ్తున్నాను. ఇది సస్పెన్స్ థ్రిల్లర్. సినిమా కంప్లీట్ అయిన తర్వాత పార్ట్ 2 ఎప్పుడనే ఎక్సయిట్మెంట్ ని క్రియేట్ చేస్తుంది. స్క్రీన్ ప్లే మైండ్ బ్లోయింగ్ గా వుంటుంది అన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144